بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
**Qadian**

www.akhbarbadrqadian.in

సంపుటి: **8**
సంచిక : **49**
వార్షిక చందా 600/-రూ॥

**07 డిసంబర్ 2023 క్రీ, శ. 22 జమాది ఉల్ అవ్వల్ 1445 హి,ఖ.**
**07 ఫతహ్ 1402 హి, శ.**

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قَالَ هٰذَا رَحۡمَةٌ مِّنۡ رَّبِّىۡ ۚ
فَاِذَا جَآءَ وَعۡدُ رَبِّىۡ جَعَلَهٗ دَكَّآءَ ۚ
وَكَانَ وَعۡدُ رَبِّىۡ حَقًّا

**అనువాదం:** అతడిట్లనెను. " నా ప్రభువు అనుగ్రహమిది. నా ప్రభువు వాగ్దానము వచ్చినప్పుడు దానిని అతడు ముక్కలు ముక్కలు చేసివేయును. నిశ్చయముగా నా ప్రభువు వాగ్దానము సత్యమైనది."

**( కహఫ్: 99)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

---

**మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమయంలో కాకుండా మరే ప్రవక్త సమయములోనైన ఇలా కొన్ని వేల భవిష్యవాణులను ప్రకటించినను అవి ప్రకాశించు సూర్యుని వలే పూర్తి అయినట్లుగా, అందుకు కొన్ని వేల మంది సాక్షులుగా ఉన్నట్లుగా ఎవరైనా, ఎక్కడైనా చూపగలరా?.**

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.**

నేను చేసిన భవిష్యవాణి పూర్తిగానిది గాని లేదా రెండు భాగాలలో ఏదేని ఒక భాగం పూర్తిగానిది గాని లేదు. ఒకవేళ ఎవరైన అలాంటి భవిష్యవాణి కోసం అన్వేషిస్తూ, అన్వేషిస్తూ మరణించినను నా నోటి నుండి వెలువడిన ఫలాన భవిష్యవాణి పూర్తి గాకుండానే మిగిలిపోయినది అని ఎక్కడ చూపలేరు. అంతేగాని నిసిగ్గుగా, నిరాధారముతో ఏమైన ప్రచారం చేసుకొవచ్చు. నేను ఎంతో స్పష్టముగా వాగ్దానము చేయుచు తెల్పునదేమనగా, కొన్ని వేల భవిష్యవాణులు ఎంతో స్పష్టముగా బాహ్యాముగానే పూర్తి గావించబడినవి. వాటికి కొన్ని లక్షల మంది సాక్షులు గలరు. వాటికి ఉదాహారణలను గత ప్రవక్తలలో ఒకవేళ చూసినచో కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాకుండ మరే ప్రవక్త కాలంలో ఇందుకు ఉదాహరణ లభించదు. ఒకవేళ నా వ్యతిరేకులు ఈ విషయం ప్రకారంగా తిర్మాణించినను వారికి ఎప్పుడో కనువిప్పు కలిగేది. ఒకవేళ ఈ ప్రపంచములో ఈ భవిష్యవాణులను ఉదాహరణలను ప్రవేశపెట్టినచో వారికి నేను చాలా పెద్ద బహుమానంను బహుకరించే వాడిని. కేవలం ఈర్ష్యతో , అవివేకంతో ఫలాన భవిష్యవాణి పూర్తి కాలేదని ప్రచారం చేయడంను కేవలం దుష్టత్వము, దురభిప్రాయమని కాకుండా మేము ఏమనగలము. ఒకవేళ ఏదేని సమావేశంలో ఈ విసయంపై వారు సంభాషించినచో వారు వెంటనే తమ వాఖ్యలను తిరిగి తీసుకోవలసి వచ్చేది. లేనిచో నిసిగ్గుడని పిలుపించు కునేవారు. కొన్ని వేల భవిష్యవాణిలు ఉన్నవి ఉన్నట్లుగా పూర్తిగావడం, అవి పూర్తి అయినట్లు కొన్ని వేల మంది సాక్షులుగా ఉంటూ నేటికి జీవించి ఉండడం ఇది చిన్న విషయం అనబడదు. ఒకరకముగా సర్వశక్తివంతుడైన అల్లాహ్‌ను దర్శింపజేయనట్లగును. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సమయంలో కాకుండా మరే ప్రవక్త సమయములోనైన ఇలా కొన్ని వేల భవిష్యవాణులను ప్రకటించినను అవి ప్రకాశించు సూర్యుని వలే పూర్తి అయినట్లుగా, అందుకు కొన్ని వేల మంది సాక్షులుగా ఉన్నట్లుగా ఎవరైనా, ఎక్కడైనా చూపగలరా?. నేను నిశ్చయముగా తెల్పునదేమనగా, నేటి కాలములో అల్లాహ్ తాలా ఎంత సమీపంగా చేరుకుంటున్నాడో, కొన్ని వేల రహాస్యములను అతడు తన భక్తునిపై బహిర్గత పర్చుచున్నాడు. ఇలాంటి కాలము గతంలో ఎక్కడ మనకు కనిపించదు. ఈ కాలములో దేవుడు తన రూపమును బహిర్గతము చేయుటను ప్రజలు వీక్షించెదరు. అతడు ఆకాశము నుండి దిగి వచ్చును. అతడు చాలా కాలము వరకు తనను తాను దాచుకొనెను. అతనిని తిరస్కరించినను అతడు మౌనంను వహించెను. కాని ఇకపై అతడు తేరచాటున ఉండాలనుకోవడం లేదు. ప్రపంచీకులు గతంలో తన తాతముత్తాలు చూడని ఒక వినాశనంను చూసెదరు. ఇలా ఎందుకు జరుగుననగా భూమండలం వికటించింది. భూమ్యాకాశములను సృష్టించిన వానిపై ప్రజల విశ్వాసం కనుమరుగై పోయింది. పెదాలు అతనిని స్మరించుచున్నను హృదయాలు మాత్రం ఖాళిగా ఉన్నవి. అందుకే అల్లాహ్ తాలా ఒక నూతన భూమ్యాకాశములను సృష్టించాలని తలిచెను. అనగా వికటించిన భూమండలమును అనగా కఠినమైన ప్రజల హృదయాలు మరణించిన వాటితో సమానం. ఎందుకనగా దేవుని రూపం వాటి ద్వారా బహిర్గతము కాజాలదు. గత దైవ గ్రంథములన్నియు కేవలం గాథలుగా మారిపోయినవి. అందుకే అల్లాహ్ తాలా ఒక నూతన భూమ్యాకాశములను సృష్టించాలని నిర్ణయించుకున్నాడు. ఒక క్రొత్త ఆకాశమనగా ఏమిటి?. ఒక క్రొత్త నేల అనగా ఏమిటి?. ఒక క్రొత్త నేల అనగా అల్లాహ్ తాలా తన స్వహస్తాలతో సిద్ధముచేసిన పవిత్ర హృదయాలు. అవి దేవుని ద్వారా బహిర్గతమైనాయి. దేవుడు కూడ వాటి ద్వార బహిర్గతమగును. అదే విధముగా నూతన ఆకాశమనగా, అతని దాసుని హస్తాల మీదుగా అతని ఆదేశానుసారము సంకేతములు బహిర్గతము కావడం. కాని విచారకరమైన విషయమేమనగా, ప్రపంచీకులు దేవుని ఆ నూతనత్వంను ద్వేషించసాగిరి. వారి చేతులలో కేవలం కేవలం గాథలు గాకుండా మరేమియును లేదు. వవారి ఊహాగానాలే వారి దైవంగా మలుచుకున్నాయి. వారి హృదయాలు దారి తప్పినవి. వారి ధైర్యములు అలసిపోయినవి. వారి కన్నులపై పూతలు వచ్చినవి. ఇతర జాతుల వారు స్వచ్ఛమైన దైవాన్ని కోల్పోయినారు. వారిని గూర్చి ఏ విషయంలో చర్చించుకోగలము. వారు మానవుని కుమారులను దేవునిగా మలుచుకున్నారు. ముసల్మానుల పరిస్థితిని చూడుము. వారు ఏ విధముగా ఈ స్థితి నుండి దూరముగా ఉన్నారు. సత్యానికి పూర్తి శత్రువులుగా మారిపోయారు. సన్మార్గమును అవలంభించు వారి ప్రాణ శత్రువులుగా మారిపోయారు. ఉదాహరణకు నద్వతుల్ ఉలమ ఇస్లాం కోసం చేసిన వాగ్దానాలు లేదా అంజుమన్ హిమాయతుల్ ఇస్లాం లాహోర్ సంస్థ ఇస్లాం నామముపై ప్రజల ధనమును ప్రోగు చేసుకుంటుంది. వీరందరు ఇస్లాం శ్రేయోభిలాషులా?. వీరందరు సన్మార్గ మునకు ప్రాతినిథ్యం వహిస్తున్నారా?. ఇస్లాం ఎన్ని రకాలుగా అణిచి వేయబడి నదో వారికి గుర్తుందా?. మరల సజీవ పర్చుటకు దేవుని సాంప్రదాయము ఏమిటని వారికి తెలియునా?. నేను సత్యమును తెల్పుచున్నాను. ఒకవేళ నేను అవతరించనిచో వారు ఇస్లాం శ్రేయస్సు కోసం చేసిన వాగ్దానములన్నియు అంగీకరించబడేవి. కాని ఒకవైపు ఇస్లాం శ్రేయస్సు కొరకు పాటుపడుదుమని వాగ్దానములు చేసి ఆ తరువాత ఆకాశం నుండి ఒక నక్షత్రం అవతరించగా అందరి కన్న ముందు వారిని తిరస్కరించుటలో వీరే ముందడగు వేసి నేడు వీరందరు దేవుని పట్టులోకి వచ్చారు.

(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 3)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### మీరు దారుల హక్కులను చెల్లించండి.

(2465) హజ్రత్ అబూ సయీద్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఆధారం చేసుకొని ఇలా ఉల్లేఖించారు. హుజూర్ (స) ఇలా తెలిపారు: చూడండి! దారిలో కూర్చొవద్దు. అందుకు అనుచరులు "మాకు గత్యంతరం లేదు కదా!. దారిలోనే మేము కూర్చొవలసి ఉంటుంది. అక్కడే మేము పరస్పరం మాట్లాడు కుంటాము. " అని విన్నవించు కున్నారు. అప్పుడు హుజూర్ (స) ఇలా తెలిపారు. ఒకవేళ మీరు దారులనే వ్యాపార స్థావరాలుగా మార్చుకోదలచినచో మీరు దారుల హక్కులను చెల్లించండి. అందుకు అనుచరులు " దారుల హక్కులు ఏమిటి? " అని విన్నవించుకున్నారు. అప్పుడు హుజూర్ (స) ఇలా తెలిపారు. " మీరు నేలవైపే చూడండి. ఇబ్బంది కల్గించే వస్తువులను దారిలో నుండి తీసివేయండి. ఎవరైన సలాం తెల్పినచో జవాబు ఇవ్వండి. మంచిని మాట్లాడండి. చెడు గురించి ఏ మాత్రం మాట్లాడు కోవద్దు. **(సహీ బుఖారి, కితాబుల్ మజాలిమ్, సంపుటి 4, ప్రచురణ 2008, ఖాదియాన్).**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన సేవకుని ఇస్తిగ్ఫార్ (క్షమాపణ కోరడం) మరియు పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాడు, అది కేవలం పదాలలో మాత్రమే కాకుండ నిజమైన పశ్చాత్తాపమై ఉండాలి. నిజంగా పశ్చాత్తాపపడిన వారికి సంపద మరియు సంతానంను అనుగ్రహిస్తానని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో వివిధ సందర్భాలలో పేర్కొన్నాడు,

కాబట్టి, నిజంగా పశ్చాత్తాపపడే వారు నిజమైన పశ్చాత్తాపం మరియు విచారంను వ్యక్తపర్చడం ద్వారా పాపం నుండి తమను తాము శుద్ధి చేసుకోవడమే కాకుండా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రేమను కూడా పొందుతారు మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయలో నిరంతరం పాలుపంచుకుంటారు.

ప్రజలు తప్పులు చేస్తారు, మరియు ఈ తప్పులు పదేపదే చేసినప్పుడు, అవి ఒక వ్యక్తిని ఒక పాపం నుండి మరొక పాపం వైపు నడిపిస్తాయి. అందుకే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముందు ఎల్లప్పుడు ప్రాయశ్చిత్తంతో మోకరిల్లుతూ ఉండాలి. మనం మన హృదయాలను శుద్ధి చేసుకోవడానికి ప్రయత్నించాలి మరియు అల్లాహ్ మరియు అతని సృష్టికి సంబంధించిన హక్కులను నెరవేర్చడంలో విఫలమవ్వకుండా వ్యవహరించాలని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.

ఇస్తిగ్ఫార్ అనేది అరబిక్ పదం, దీని అర్థం క్షమాపణ కోరడం, ఓ దైవమా! మునుపటి పాపాల యొక్క పరిణామాల నుండి నన్ను రక్షించుము. ఎందుకనగా పాపం ఒక విషం. కాబట్టి దానికి తప్పకుండా ప్రభావం ఉంటుంది. కావున భవిష్యత్తులో ఇలాంటి పాపములు మరల పునరావృతం కాకుండా మమ్ములను కాపాడుము.

"మానవజాతి నిజమైన మరియు నిష్కపటమైన పశ్చాత్తాపాన్ని ప్రదర్శించి పాపం నుండి విముక్తి పొందడం కోసం ప్రార్థించాలని అతడు ఇహలోకంలోగానీ, ఇహలోకంలోగానీ అవమానానికి గురికాకూడదు అని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కోరిక. ."

ప్రాథమిక బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని మరియు వాటిని సక్రమంగా నెరవేర్చినప్పుడు మాత్రమే క్షమావణ మరియు పశ్చాత్తాపం కోరడం అనేది వారికి ప్రయోజనంను కల్గిస్తుంది. ప్రార్థనలు స్థిరంగా ఉండాలి. అల్లాహ్ మరియు అతని సృష్టి యొక్క హక్కులను కూడా సక్రమంగా నెరవేర్చాలి.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రార్థనలకు వారసులను చేయుగాకా!. మరియు మనం తౌబా యొక్క నిజమైన అర్థాన్ని గ్రహిస్తూ, ఇస్తిగ్ఫార్ వాస్తవాన్ని తెలుసుకుంటూ తౌబా మరియు ఇస్తిగ్ఫార్ చేయు భాగ్యాన్ని కల్పించుగాకా!.

ఇప్పుడు నేను మరణించిన కొంతమంది సభ్యుల విశిష్టతలను ప్రస్తావిస్తాను మరియు తరువాత వారి అంత్యక్రియల పరోక్ష ప్రార్థనలను చదివిస్తాను. మొదటి ప్రస్తావన హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్‌హాఖ్ రజియల్లాహ్ అనుహు గారి కుమార్తె అయిన గౌరవనీయమైన అన్సా బేగం గారిది. 93 ఏళ్ల వయసులో ఆమె ఇటీవల కన్నుమూశారు. రెండవ ప్రస్తావన సియాల్కోట్‌కుచెందిన గౌరవనీయమైన బుష్రా అక్రమ్ గారిది. ఆమె కూడా ఇటీవల మరణించింది.మూడవ ప్రస్తావన ఆస్ట్రేలియాకు చెందిన చౌదరి ముహమ్మద్ అక్తర్ గారి భార్య ముసర్రత్ జహాన్ గారిది. ఆమె కూడా ఇటీవలే 87 ఏళ్ల వయసులో కన్నుమూశారు. నాల్గవ ప్రస్తావన గౌరవనీయమైన నాసిర్ అహ్మద్ ఖురేషీ గారిది. ఇటీవలే ఆయన 88 ఏళ్ల వయసులో కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 25 ఆగష్టు 2023 ( 25 వఫా 1402) హదీఖతుల్ మహ్దీ ఆల్టన్, హెంపషైర్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَ رَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَ اِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన సేవకుని ఇస్తిగ్ఫార్ (క్షమాపణ కోరడం) మరియు పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాడు, అది కేవలం పదాలలో మాత్రమే కాకుండ నిజమైన పశ్చాత్తాపమై ఉండాలి. నిజంగా పశ్చాత్తాపపడిన వారికి సంపద మరియు సంతానంను అనుగ్రహిస్తానని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో వివిధ సందర్భాలలో పేర్కొన్నాడు, (నూహ్:13) పాశ్చాత్తపం దైవిక శిక్ష నుండి రక్షణ కల్పించు సాధనంగా నిలుస్తుంది. క్షమాపణ కోరేవాడు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయను పొందుతాడు. ఒక చోట, సర్వశక్తిమంతుడైన అల్లా క్షమాపణ కోరే వారికి శుభవార్త అందిస్తూ ఇలా అన్నాడు: ల వజదుల్లాహ తవ్వాబన్ ర్రహీమ (నిసా: 65) అనగా వారు ఖచ్చితంగా అల్లాహ్ కరుణతో మరియు దయగలవానిగా వ్యవహరించడాన్ని చూస్తారు. కాని అందుకు నిబంధన ఏమిటనగా, నిజంగా క్షమాపణ మరియు పశ్చాత్తాపాన్ని వేడుకోవాలి. ఒక హదీసులో ఇలా గలదు. హజ్రత్ అనస్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. : "పాపం నుండి నిజంగా పశ్చాత్తాపం చెందేవాడు ఎప్పుడూ పాపం చేయని వ్యక్తి లాంటివాడు."

సర్వశక్తిమంతుడైన అల్లా ఒక వ్యక్తిని ప్రేమించినప్పుడు, ఏ పాపమూ అతనికి హాని కలిగించదు. అంటే, ఒకరిని పాపం చేయడానికి ప్రేరేపించే కారకాలు అతన్ని చెడు పని వైపు నడిపించలేవు మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అటువంటి వ్యక్తిని ఆ దుష్కర్మ యొక్క పరిణామాల నుండి కూడా రక్షిస్తాడు. దీనిని అనుసరించి, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ క్రింది సూక్తిని పఠించారు: ఇన్నల్లాహ యుహిబ్బుత్తవ్వాబీన వ యుహిబ్బుల్ ముతతహ్హిరీన్ (బఖ్రాహ్: 223) అల్లాహ్ తాలా క్షమాపణలు కోరువారిని మరియు పవిత్రతను పాటించువారిని ప్రేమిస్తాడు. దీనిపై ఒకరు ఇలా అడిగారు: "ఓ అల్లాహ్ యొక్క ప్రవక్త! నిజమైన పశ్చాత్తాపానికి సంకేతం ఏమిటి?" వారు నిజంగా పశ్చాత్తాపపడ్డారని ఎవరైనా ఎలా తెలుసుకోగలరు?. అందుకు మహా ప్రవక్త (స) ఇలా సమాధానమిచ్చారు: "పశ్చాత్తాపం మరియు విచారం నిజమైన పశ్చాత్తాపానికి సంకేతాలు." (కంజ్ అల్-ఉమ్మల్, వాల్యూం. 4, పేజి. 261, కితాబ్ అత్-తవాబ్, హదీస్ 10428, ముఅస్ససతు-రిసాలా, బేరూత్1985)

కాబట్టి, నిజంగా పశ్చాత్తాపపడే వారు నిజమైన పశ్చాత్తాపం మరియు విచారంను వ్యక్తపర్చడం ద్వారా పాపం నుండి తమను తాము శుద్ధి చేసుకోవడమే కాకుండా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రేమను కూడా పొందుతారు మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయలో నిరంతరం పాలుపంచుకుంటారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సందర్భంలో నిజమైన పశ్చాత్తాపం యొక్క నిబంధనలను ప్రస్తావించారు. చెడు ఆలోచనలు మరియు

చెడు ఊహగానాలను వదిలించుకోవడమే మొదటి షరతు అని చెప్పారు. అంటే, ధర్మవిరుద్ధమైన కోరికలను ఉత్పన్నం చేయునట్టి చెడు ఆలోచనలను పూర్తిగా వదిలించుకోవాలి. ఇందుకోసం ఒక వ్యక్తి గొప్ప జిహాద్ (పోరాటం) చేపట్టవలసిన అవసరం ఉన్నది. అప్పుడే వారు పశ్చాత్తాపం వైపు పయనించగలుగుతారు. రెండవ షరతు నిజమైన పశ్చాత్తాపం మరియు విచారం వ్యక్తం చేయడం. ఈ కోరికలు మరియు ప్రాపంచిక సుఖాలు తాత్కాలికమైనవి అనే వాస్తవాన్ని గ్రహించాలి. ఒక వ్యక్తిలో ఆ కోరికలు వయస్సుతో పాటు రోజు రోజుకు తగ్గుతాయి. అలాంటప్పుడు మానవుడు వాటితోనే ఎందుకు అనుబంధంగా ఉండాలి?. కాబట్టి, ఈ వాస్తవాన్ని అర్థం చేసుకుని పశ్చాత్తాపపడేవారు అదృష్టవంతులు. అంతేకాకుండా, మహా ప్రవక్త (సల్లల్లాహు అలైహి వసల్లం) చెప్పినట్లుగా ఇదే నిజమైన పశ్చాత్తాపం. మూడో షరతు ఏమిటంటే, మళ్లీ అలాంటి దుర్మార్గాల జోలికి వెళ్లకూడదన్న దృఢ సంకల్పంను ఏర్పర్చుకోవాలి. పాపాల దగ్గరికి వెళ్లనని ప్రమాణం చేసినంత మాత్రమున ఇక సరిపోతుందని అక్కడితో ఆగకూడదు. బదులుగా, మంచి నైతికత లక్షణాలు మరియు సత్ప్రవర్తనలతో ఆ స్థానాన్ని భర్తీ చేయాలి. (మాల్ఫుజాత్ సంపుటి 1, పుట 138-139, ఎడిషన్ 1984) ఇది నిజమైన పశ్చాత్తాపం, ఇది నిజమైన విచారం, మరియు ఈ స్థితిని పొందిన తరువాత, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అటువంటి సేవకుడిపై తన ప్రేమను ప్రసాదిస్తాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం క్షమాపణ మరియు పశ్చాత్తాపంల వైపు మన దృష్టిని పదే పదే మళ్ళించేవారు.

ప్రజలు తప్పులు చేస్తారు, మరియు ఈ తప్పులు పదేపదే చేసినప్పుడు, అవి ఒక వ్యక్తిని ఒక పాపం నుండి మరొక పాపం వైపు నడిపిస్తాయి. అందుకే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ముందు ఎల్లప్పుడు ప్రాయశ్చిత్తంతో మోకరిల్లుతూ ఉండాలి. మనం మన హృదయాలను శుద్ధి చేసుకోవడానికి ప్రయత్నించాలి మరియు అల్లాహ్ మరియు అతని సృష్టికి సంబంధించిన హక్కులను నెరవేర్చడంలో విఫలమవ్వకుండా వ్యవహరించాలని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.

నేను చెప్పినట్లుగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జమాఅత్‌కు పదే పదే క్షమాపణ మరియు పశ్చాత్తాపంల వైపు శ్రద్ధను కల్పించారు. హుజూర్ (అ) ఇందు గురించి చాలా ఆందోళన చెందేవారు, ఇటు వైపు జమాత్ దృష్టిని కేంద్రీకరించుటలో హుజూర్ (అ) ఏ అవకాశాన్ని వదులుకోలేదు. తమ వివిధ సమావేశాలలో మరియు తమ రచనలలో పదే పదే దీని గురించి దృష్టిని ఆకర్షించారు. కాబట్టి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మరియు అతని ప్రవక్త యొక్క ఆజ్ఞల వెలుగులో ఉన్న హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచనలను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటూ వాటికి అనుగుణముగా ఆచరించుటకు తప్పకుండా ప్రయత్నించాలి. అప్పుడే మనం బైఅత్ హక్కును చెల్లించిన వారం అవుతాము.

ఒకవేళ మనం మనలో స్వచ్ఛమైన మార్పును తీసుకురావడంలో విఫలమైతే మరియు నిజమైన పశ్చాత్తాపం మరియు క్షమాపణపై శ్రద్ధ చూపకపోతే, మనల్ని మనం సంస్కరించుకోవాలని చేసే ప్రతిజ్ఞ వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వివిధ సందర్భాల్లో పశ్చాత్తాపం యొక్క భావనను వివరించారు. కావున నేను వారి కొన్ని ఉపదేశాలను ప్రస్తావించుతాను.

పాశ్చాత్తాపం వలన కలిగే ప్రయోజనం ఏమిటి? అనే విషయాన్ని తెలియజేస్తూ హుజూర్ (అ) ఇలా తెలిపారు. " వ అనిస్తఘ్ఫిరూ రబ్బకుం సుమ్మ తూబూ ఇలైహి (హూద్:4) "ఈ సమాజానికి రెండు విషయాలు మంజూరు చేయబడ్డాయని గుర్తుంచుకోండి: ఒకటి బలాన్ని సమీకరించునది. మరొకటి వారు సాధించిన బలాన్ని ఆచరణాత్మకంగా ప్రదర్శించడానికి వీలు కల్పించునది. బలాన్ని పెంపొందించడానికి ఇస్తిగ్ఫార్ (దేవుని నుండి క్షమాపణ కోరడం) గలదు. దీనిని ఇస్తిమ్దాద్ (మద్దతు కోరడం) లేదా ఇస్తిఆనత్ (సహాయం కోరడం) అని కూడా వర్ణించవచ్చు. సూఫీలు ఇలా వ్రాసారు: వ్యాయామం చేయడం వలన ఉదా॥ కసరత్తులు మరియు బరువులు ఎత్తడం వల్ల శరీర బలం మరియు శక్తి పెరుగుతుంది. (అనగా, వెయిట్‌లిఫ్టింగ్ చేసేవారు లేదా డంబెల్స్ మరియు అనేక ఇతర వ్యాయామాలు చేసేవారు, అలా చేయడం ద్వారా వారి శారీరక బలాన్ని పెంచుకుంటారు) , అదే విధంగా దేవుని నుండి క్షమాపణ కోరడం అనేది ఒక ఆధ్యాత్మిక బరువు, ఇది ఆత్మను బలపరుస్తుంది మరియు హృదయంలో స్థిరత్వాన్ని అభివృద్ధి చేస్తుంది. బలాన్ని పెంపొందించు కోవాలనుకునే వ్యక్తి క్షమాపణ కోరాలి .

(ఒక వ్యక్తి ఆధ్యాత్మిక బలాన్ని పొందాలనుకుంటే, క్షమాపణ కోరాలి.) 'ఘఫర్' అనే పదానికి కప్పి ఉంచడం లేదా అణచివేయడం అని అర్థం, కాబట్టి ఇస్తిగ్ఫార్ ద్వారా ఒక వ్యక్తి తనకు మరియు దేవునికి మధ్య అడ్డుగా నిలుస్తున్న భావోద్వేగాలను మరియు ఆలోచనలను కప్పి ఉంచడానికి మరియు అణచివేయడానికి ప్రయత్నిస్తాడు. కాబట్టి, దేవుని నుండి క్షమాపణ కోరడం యొక్క ఉద్దేశ్యం ఏమిటంటే, మనవునిపై దాడి చేసి అతన్ని నాశనం చేసే విషపూరిత శక్తులను అధిగమించడం మరియు సర్వశక్తిమంతుడైన దేవుని ఆజ్ఞలను నెరవేర్చే మార్గంలో ఉన్న అడ్డంకులను అతను తొలగించుకొని కార్యరూపాన్ని దాల్చడం. మహోన్నతుడైన అల్లాహ్ రెండు అంతర్గత పదార్థాలతో మనిషిని సృష్టించాడని కూడా గుర్తుంచుకోవాలి. ఒకటి సాతాను ద్వారా ప్రేరేపించబడిన విషం, మరియు రెండవది, లోపల ఉండే విరుగుడు. ఒక వ్యక్తి అహంకారిగా మారినప్పుడు మరియు అతనిలో అహంకారం పెరిగినప్పుడు అతని లోపల ఉన్న విరుగుడును కూడ వినియోగించుకోనివో విష ప్రభావం ఆధిపత్యం చెలాయిస్తాయి. ఏదేమైనా, ఒక వ్యక్తి తమను తాము అణకువగా మరియు అల్పంగా భావించి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క మద్దతుపై అంతర్గతశక్తులు ఆధారపడినట్లు భావించినప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ చేతి ద్వారా ఒక చెలిమ ప్రవహిస్తుంది. ఫలితముగా అట్టి వ్యక్తి యొక్క ఆత్మ కరిగి ప్రవహించడం ప్రారంభమవుతుంది. ఇదే ఇస్తిగ్ఫార్ (దేవుని నుండి క్షమాపణ కోరడం) యొక్క అర్థం. అనగా ఒక శక్తిని పొంది విష పదార్థాలపై ఆధిక్యతను సాధించడం. నిజమైన ప్రాయశ్చిత్తం అనబడుతుంది. మొత్తానికి దీనర్థం ఏమిటంటే, ప్రార్థనలను స్థిరపరుస్తూ ఉండాలి. మొదటగా, ప్రవక్తకు విధేయత చూపడం. రెండవది, భగవంతుని నుండి నిరంతరం సహాయం పొందడం. వాస్తవానికి, మొదట్లో, మీరు మీ ప్రభువు నుండి సహాయం పొందాలి, ఆ తరువాత శక్తిని పొందినప్పుడు తూబూ ఇలైహి (హూద్:4) అనగా దేవుని వైపు కేంద్రీకృతం కావడం చేయాలి. "

(మాల్ఫుజాత్, వాల్యూం. 2, పేజీలు. 67-38, ప్రచురణ 1984)

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సహాయాన్ని పొందడం కోసం కూడ అల్లాహ్‌నే ప్రార్థించాలి.

హుజూర్ (అ) ఇలా తెలిపారు: "మనిషి స్వభావం చాలా బలహీనంగా ఉందని మరియు సర్వశక్తిమంతుడైన దేవుడు అతనిపై వందలాది ఆజ్ఞల భారాన్ని వేసాడని స్పష్టంగా తెలుస్తుంది. (మనిషి బలహీనుడు, అయినప్పటికీ సర్వశక్తిమంతుడైన అల్లా అతనిపై అనేక ఆజ్ఞలను వేశాడు). అందువల్ల, అతని బలహీనత కారణంగా, అతను కొన్ని ఆజ్ఞలను నెరవేర్చడంలో విఫలమవడం అతని స్వభావంలో అంతర్లీనంగా ఉంటుంది (అన్ని ఆజ్ఞలు ఉన్నందున వాటిని నెరవేర్చలేకపోవడం సహజం). కొన్ని సమయాల్లో, చెడు మనస్తత్వం (చెడుకు ప్రేరేపించే ఆత్మ) వలన కొన్ని కోరికలకు అతడు లొంగిపోతాడు. అందువల్ల, మానవుడు తన బలహీన స్వభావం వలన పొరపాటు జరుగునట్టి సమయంలో ఒకవేళ క్షమాపణ మరియు ప్రాయశ్చిత్తం చేసుకున్నచో దేవుని కరుణ అతనిని క్షణిక తప్పిదాల వినాశనం నుండి రక్షించబడు హక్కును అతడు పొందగలడు. (మనిషి బలహీనుడు కాబట్టి, అతను సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన నిజమైన పశ్చాత్తాపాన్ని అంగీకరించి అతనిని రక్షించే హక్కును మానవుడు కలిగి ఉన్నాడు). కాబట్టి, దేవుడు ఒకరి పశ్చాత్తాపాన్ని అంగీకరించకపోతే, లెక్కలేనన్ని ఆజ్ఞల భారాన్ని అతనిపై ఎన్నడూ ఉంచడు అనేది స్థిరమైన వాస్తవం. దీని నుండి, దేవుడు కరుణతో మరియు అత్యంత క్షమాశీలితో తరచుగా క్షమిస్తున్నాడని నిస్సందేహంగా నిరూపించబడింది. తౌబా (పశ్చాత్తాపం) అంటే, ఒక వ్యక్తి ఒక చెడు అలవాట్లను త్యజించాలి, ఆ తర్వాత, తనను అగ్నిలో పడేసినా, అతను ఆ చెడులకు పాల్పడ కూడదు. (ఇది ఒక వ్యక్తి నుండి కోరుకునే పశ్చాత్తాపం). మానవుడు ఇంత చిత్తశుద్ధితో మరియు దృఢ సంకల్పంతో సర్వశక్తిమంతుడైన భగవంతుని వైపు తిరిగితే, దయగల మరియు కరుణ గల దేవుడు ఆ పాపాన్ని క్షమించాడు. దేవుడు పశ్చాత్తాపాన్ని అంగీకరించి, పాపిని నాశనము నుండి రక్షిస్తాడు అనేది దైవిక లక్షణాలలో ఒక ఉన్నతమైన లక్షణం. ఒకవేళ "తన పశ్చాత్తాపం అంగీకరించబడుతుందనే ఆశ మనిషికి లేకపోతే, అతను పాపం నుండి ఎన్నడు బయట పడుటకు ప్రయత్నించడు. "

వారి పశ్చాత్తాపం అంగీకరించబడుతుందనే ఆశ ఎవరికైనా లేకపోతే, వారు పాపాలు చేస్తూనే ఉంటారు. ఇదే ఒకరి అంతిమ విధి అయినచో మరి పశ్చాత్తాపం ప్రయోజనం ఏమిటి? అని ప్రశ్నలు అడిగే వారు చాలా మంది ఉన్నారు, అయితే, ఇది అలా కాదు. దీనికి ముందు ఎవరైనా పశ్చాత్తాపపడితే, సర్వశక్తిమంతుడైన అల్లా ఒక వ్యక్తిని అట్టి పాపం నుండి రక్షించగలడు. మరల ఇలాపేర్కొన్నారు. "క్రైస్తవులు కూడా పశ్చాత్తాపాన్ని విశ్వసిస్తారు, అయితే పశ్చాత్తాప పడే వ్యక్తి క్రైస్తవుడై ఉండాలి. ఇస్లాం పశ్చాత్తాపానికి ఎలాంటి షరతు విధించలేదు. ప్రతి మతానికి చెందిన విశ్వాసి యొక్క పాపం క్షమించబడుతుంది. కాని ఎవరైతే అల్లాహ్ మరియు అతని ప్రవక్త, మరియు అతని గ్రంథాన్ని తిరస్కరిస్తారో వారి

పాపము మాత్రమే మిగిలి ఉంటుంది. ఒక వ్యక్తి తన ప్రవర్తన ద్వారా మాత్రమే మోక్షాన్ని పొందడం అసాధ్యం. కొందరి పశ్చాత్తాపాన్ని అంగీకరించి, తన దయతో ఇతరులకు అలాంటి శక్తులను ప్రసాదించి, వారు పాపం చేయకుండా కాపాడబడడం భగవంతుడు మనపై చూపిన ఉపకారం అనబడుతుంది. " (చష్మా-ఎ-మరిఫత్, రుహాని ఖజాయిన్, వాల్యూం. 23, పేజీలు. 189-190)

ఒకసారి, ఒక వ్యక్తి హుజూర్ (అ) సమావేశానికి హాజరై, నేను ఏ దుఆలను అధికముగా పఠించాలని అడిగాడు. అందుకు హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు:

"మీరు అస్తగ్‌ఫారులను అధికముగా చదవాలి. మనిషికి రెండు స్థితులు మాత్రమే ఉన్నాయి. అతను పాపం చేయకపోవడం లేదా సర్వశక్తిమంతుడైన అల్లా ఆ పాపం యొక్క చెడు ఫలితం నుండి అతనిని రక్షించడం. అందువల్ల, ఒక వ్యక్తి దేవుని క్షమాపణను ప్రార్థించినప్పుడు, వారు ఈ రెండు భావనలను గుర్తుంచుకోవాలి. (అంటే మొదటి స్థానంలో పాపం చేయకూడదు మరియు రెండవది ఇప్పటికే చేసిన పాపాల చెడు ఫలితాలను నిరోధించడం. అప్పుడే సర్వశక్తిమంతుడైన అల్లా క్షమిస్తాడు. అతని క్షమాపణ మరియు అతను భవిష్యత్తులో అలాంటి పాపం చేయకూడదు. క్షమాపణ కోరుకునేటప్పుడు వీటిని గుర్తుంచుకోవాలి). మొదటిగా, ఒక వ్యక్తి గత పాపాలను కప్పిపుచ్చడానికి మరియు దాచడానికి సర్వశక్తిమంతుడైన దేవుడిని వేడుకోవాలి మరియు రెండవది, భవిష్యత్తులో పాపం చేయకుండా రక్షించబడే సామర్థ్యాన్ని దేవుని నుండి కోరుకోవాలి. అయితే, కేవలం మౌఖిక పఠనం ద్వారా క్షమాపణ కోరడం సరిపోదు. బదులుగా, వారు మనస్ఫూర్తిగా క్షమాపణ కోరాలి. అదే విధముగా స్వంత భాషలో కూడా నమాజ్‌లలో ప్రార్థించాలి. ఇది కూడా అవసరం." (మాల్ఫుజాత్ సంపుటి 2, పుట 320, ఎడిషన్ 1984)

కేవలం నోటితో ఇస్తిగ్ఫార్ చదవడం లేదా నేను అల్లాహ్ నుండి క్షమాపణ కోరుతున్నాను అని వ్రాయడం, ఇకపై పాపం చేయనని చెప్పుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. వాస్తవానికి, వారు గతంలో చేసిన పాపాలను మళ్లీ చేయరని నిరూపించాలి. అట్టి ప్రయత్నం చేసినప్పుడే ప్రయోజనం ఉంటుంది.

ఇస్తిగ్ఫార్ అర్థాన్ని వివరిస్తూ, హుజూర్ (అ) ఒక సందర్భంలో ఇలా అన్నారు: "ఇస్తిగ్ఫార్ అంటే అసలు పాపం చేయకపోవడం లేదా పాపం చేసే సామర్థ్యం బయటపడక పోవడం. ప్రవక్తల ఇస్తిగ్ఫార్ యొక్క వాస్తవికత ఏమిటంటే వారు పాపం చేయనప్పటికి ఇస్తిగ్ఫార్ చేస్తారు, తద్వారా పాపం చేసే సామర్థ్యం భవిష్యత్తులో కూడ వ్యక్తపరచబడదు.

కాని, సాధారణ జనాభా కోసం, ఇస్తిగ్ఫార్ యొక్క ఇతర అర్థాలు కూడా పరిగణనలోకి తీసుకోబడతాయి, అంటే వారు చేసిన పాపాలు మరియు చెడుల యొక్క దుష్ప్రభావాల నుండి దేవుడు వారిని రక్షించడం, వారి పాపాలను క్షమించడం మరియు అదే సమయంలో, భవిష్యత్తు పాపాల నుండి వారిని రక్షించడం. మరల ఇలా తెలిపారు: "ఏమైనప్పటికీ, మానవుడు ఎల్లప్పుడు బాధ్యతగా ఇస్తిగ్ఫార్ చేస్తుండాలి." మరల ఇలా తెలిపారు. కష్టాలు కరువు రూపంలో లేదా మరేదైనా రూపంలో రావచ్చును కాబట్టి ప్రజలు నిరంతరం ఇస్తిగ్ఫార్ చేస్తూ ఉండాలి.

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా యుద్ధాలు జరుగుతున్నాయి. అటువంటి పరిస్థితులలో, ప్రపంచాన్ని రక్షించుకోవడానికి మరియు మనల్ని మనం రక్షించుకోవడానికి అహ్మదీయులమైన మనం ఇస్తిగ్ఫార్‌లు చదువుతూ ఉండాలి.

మరల ఇలా అన్నారు, "అయితే, ఇస్తిగ్ఫార్ అంటే కేవలం 'అస్తగ్ఫిరుల్లా, అస్తగ్ఫిరుల్లాహ్ అని ఉచ్చరించడమే కాదు. పరాయి భాషలో ఉండడం వల్ల దాని అసలు అర్థం ప్రజలకు తెలియకుండా పోయిందనేది నిజం. అరబ్బులు దీన్ని బాగా అర్థం చేసుకున్నారు, అయినప్పటికీ, ఇది విదేశీ భాషలో ఉండటం వల్ల మన దేశ ప్రజలకు చాలా నిజాలు తెలియలేక పోయాయి. చాలా మంది ప్రజలు తాము చాలా సార్లు ఇస్తిగ్ఫార్ చేసామని మరియు తస్బీహ్ 100 సార్లు లేదా 1,000 సార్లు పఠించారని చెప్పుకుంటారు, అయినప్పటికీ ఇస్తిగ్ఫార్ యొక్క సారాంశం మరియు అర్థం ఏమిటని వారిని ప్రశ్నించినప్పుడు, వారి వద్ద సమాధానం ఉండదు. అందువలన వారు నోరు మెదపలేరు. వారు చేసిన పాపాలకు మరియు దుర్గుణాలకు ప్రతీకారం తీర్చుకోకుండా ఉండాలంటే వారి మనస్సులో నుండి క్షమాపణ రావాలి. ఇంకా, భవిష్యత్తులో, వారు మంచి పనులను నిర్వహించడం కోసం మరియు పాపాల నుండి రక్షించబడం కోసం తమ మనస్ఫూర్తిగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సహాయాన్ని ఎల్లప్పుడూ కోరుకుంటూ ఉండాలి." ఇలా పేర్కొన్నారు, "కేవలం పదాల ఉచ్చరణల వలన ఏమీ సాధించలేమని గుర్తుంచుకోండి. ఒకరి స్వంత భాషలో క్షమాపణ కోరడం కూడా సాధ్యమే, తద్వారా అల్లాహ్ ఒకరి పూర్వ పాపాలకు క్షమాపణ ప్రసాదిస్తాడు మరియు భవిష్యత్ పాపాల నుండి రక్షించబడతాడు మరియు మంచి చేసే సామర్థ్యాన్ని ఇవ్వగలడు – ఇది నిజమైన ఇస్తిగ్ఫార్. అంతేగాని మనస్సుకు కూడ తెలియకుండా కేవలం 'అస్తఘ్ఫిరుల్లా, అస్తఘ్ఫిరుల్లా' అని చెప్పడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు. హృదయం నుండి వెలువడే మాట మాత్రమే అల్లాహ్‌కు చేరుతుందని గుర్తుంచుకోండి. అప్పుడే హృదయంపై ప్రభావం చూపుతుంది కాబట్టి, సర్వశక్తిమంతుడైన దేవున్ని వారి స్వంత భాషలో కూడా ప్రార్థించాలి. హృదయంలో ఉన్నదానికి నాలుక సాక్ష్యంగా నిలుస్తుంది. హృదయంలో ఉత్సాహం ఉన్నప్పుడు దానికి నాలుక తోడైనచో అది అద్భుతమే అవుతుంది. మనస్సు లేకుండా కేవలం పదాలు పనికిరానివి మరియు వ్యర్థమైనవి. నిజమే, మనస్సుతో చేసే ప్రార్థనలు నిజమైన ప్రార్థనలు. కష్టాలు రాకముందే ఒక వ్యక్తి సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను ప్రార్థించడం మొదలు పెట్టినచో , అస్తగ్‌ఫార్‌లు చదివినచో, తయగల అల్లాహ్ ఆయా ఆపదలను కష్టాలను దూరం చేస్తాడు. కాని ఆపద వచ్చి పడినచో దాని నుండి తప్పించుకోలేరు.

కష్టాలు రాక ముందు నుండే దుఆలు చేస్తూ ఉండాలి. చాలా అస్తగ్‌ఫార్‌లను చదువుతుండాలి. అలా చేయడం వలన కష్ట కాలంలో కూడ అల్లాహ్ మనలను కాపాడుతాడు. మన జమాఅత్ సభ్యులు ప్రత్యేకతను చాటాలి. ఒక వ్యక్తి బైఅత్ చేసి వెళ్ళిన తరువాత, ఎలాంటి ప్రత్యేకతను చాటనిచో, తన భార్య పట్ల వారి ప్రవర్తన మునుపటిలానే ఉండి, వారు తమ కుటుంబంతో మరియు పిల్లలతో గతంలో మాదిరిగానే ప్రవర్తిస్తే, ఇది మంచిది కాదు. బైఅత్ చేసిన తర్వాత, ఒక వ్యక్తి అదే చెడు ప్రవర్తనను మరియు చెడు అలవాట్లను కలిగి ఉంటే మరియు వారు మునుపటి స్థితిలో ఉన్నట్లయితే, దాని వల్ల ఏమి ప్రయోజనం ఉంటుంది?. బైఅత్ చేసిన తరువాత ఇతరులకు మరియు తమ బంధువులకు మరియు పొరుగువారికి ఉన్నతమైన నడవడికను నడిచి చూపించాలి. ఇప్పుడు ఉన్న ఇతడు గతంలో ఉన్న వ్యక్తి కాదు అనే విధమైన మార్పు రావాలి. నిజమైన ఇస్తిగ్ఫార్ యొక్క ఫలితం అలా ఉండాలి.

మిమ్మల్ని మీరు శుద్ధి చేసుకొని ఒక పనిని చేస్తే, మీరు ఖచ్చితంగా ఇతరులపై ప్రభావం చూపుతారనే విషయాన్ని జాగ్రత్తగా గుర్తుంచుకోండి. మహా ప్రవక్త (స) యొక్క అద్భుతమైన ప్రకాశం ఎంత గొప్పది! ఒకసారి, దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమకు వ్యతిరేకంగా ప్రార్థిస్తారని అవిశ్వాసులు ఆందోళన చెందారు, కాబట్టి అవిశ్వాసులందరూ సమావేశమై అలా చేయవద్దని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అభ్యర్థించారు. సత్యవంతుని ప్రభావం తప్పక కుండా ఉంటుంది. అందుకే ఒకరు తనను తాను శుద్ధి చేసుకోవాలి మరియు భగవంతుని ప్రీతికి అనుగుణముగా నడుచుకోవాలి. అప్పుడే ఇతరులు విస్మయం చెందుతారు. వారిని మీ ప్రభావం పడుతుంది.

(మాల్ఫుజాత్ సంపుటి 9, పేజీలు. 372-374, ప్రచురణ 1984)

మరొక సందర్భంలో ఇలా అన్నారు: "సర్వశక్తిమంతుడైన దేవునికి భయపడడం మరియు నీతిమంతులుగా ఉండడం ఒక అద్భుతమైన లక్షణం. దాని ఫలితంగా, దేవుడు అతనిని వేలాది విపత్తుల నుండి కాపాడతాడు మరియు సర్వశక్తిమంతుడైన దేవుని ఈ రక్షణ లేకుండా, ఎవరూ కూడ బాధల నుండిగాని, జబ్బుల నుండి స్వస్థతకు రోగనిరోధక శక్తిని పొందలేరు. ఇలా కాకుండ మరెవరు కూడ తనకు ఎలాంటి ఆపదలు లేవు అని భావించకూడదు. హెచ్చరిక లేకుండానే విపత్తులు వస్తాయి. రాత్రి పొద్దుపోయిన తరువాత ఏమి జరుగుతుందో ఎవరికైనా ఏమైన తెలుసునా?. ఇలా లిఖించబడింది. ఒకసారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం లేచి నిలబడ్డారు. ముందుగా విపరీతంగా ఏడ్చారు, ఆ తరువాత ప్రజలను ఉద్దేశించి ఇలా అన్నారు, ఓ అల్లాహ్ సేవకులారా! దేవునికి భయపడండి. దురదృష్టాలు మరియు పరీక్షలు చీమల వలే వ్యక్తులను అంటిపెట్టుకుని ఉంటాయి. చిత్తశుద్ధితో ఇస్తిగ్ఫార్ మరియు పశ్చాత్తాపం చేసుకున్న వారికి తప్ప మరెవరికి కూడ వాటి నుండి రక్షించబడటానికి మార్గం లేదు."

మరల ఇలా తెలిపారు. "ఇస్తిగ్ఫార్ యొక్క అర్థం ఏమిటంటే, ఒకరి మునుపటి పాపాల నుండి మరియు ఒకరి నేరాల శిక్ష నుండి సర్వశక్తిమంతుడైన దేవుని రక్షణను కోరడం మరియు భవిష్యత్తులో పాపం చేయకుండా రక్షణను వేడుకోవడం. ప్రవక్తలు మరియు సామాన్య ప్రజలు ఎల్లప్పుడూ ఇస్తిగ్ఫార్ చదువుతుంటారు. కొంతమంది అమాయకులైన క్రైస్తవ మతగురువులు ఆ౯ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన ఇస్తిగ్ఫార్‌ను విమర్శించారు (హుజూర్ (అ) అట్టి ఆరోపణకు ప్రతిస్పందిస్తున్నారు. ఆ౯ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్తిగ్ఫార్ చేసేవారు. అనగా హుజూర్ (స) తప్పు చేశారని తెలుస్తుంది. నవూజుబిల్లాహ్ మరల ఇలా తెలిపారు.) హుజూర్ (స) గారి ఇస్తిగ్ఫార్ చేయడం వలన నవూజు బిల్లాహ్ ఆ౯

హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తప్పు చేశారని నిరూపిత మైనది అని వ్రాసారు. ఇస్తిగ్ఫార్ ఒక ఉన్నతమైన గుణమని అనే విషయాన్ని కూడ ఆ మూర్ఖులు అర్థం చేసుకోవడం లేదు. మానవుడు బలహీన మరియు అల్ప స్వభావంను కల్గియున్నాడు. కావున ప్రవక్తలకు ఈ స్వాభావిక బలహీనత మరియు అల్పతత్వంలను గురించి తెలుసు. ఈ కారణంగా, వారు ఓ నా అల్లాహ్, ఆ మానవ బలహీనతలు కూడా కనిపించని విధమైన రక్షణను మాకు ఇవ్వమని ప్రార్థిస్తున్నారు. గఫర్ అనే అరబిక్ పదానికి కప్పిపుచ్చడం అని అర్థం. ముఖ్యమైన విషయం ఏమిటంటే, దేవునికి ఉన్నటు వంటి శక్తి సామర్థ్యములు ఏ ప్రవక్తకు, ఏ దైవ జనుడికి, ఏ సందేశహరుడికి లేవు. తమ స్వంత సామర్థ్యాల ద్వారా పాపం నుండి తమను తాము రక్షించుకోగలమని ఎవరూ చెప్పలేరు. కావున, ప్రవక్తలు కూడా రక్షణ కొరకు భగవంతుని ఆవశ్యకతను కలిగి ఉంటారు. అందువల్ల, దేవుని ముందు తన వినయపూర్వకమైన సమర్పణకు నిదర్శనంగా, ఆః హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతర ప్రవక్తల వలె తన రక్షణ కోసం సర్వశక్తిమంతుడైన దేవుడిని ప్రార్థించేవారు.

వారిది తప్పుడు ఆలోచన.” ఏసు క్రీస్తు అలైహిస్సలాం ఇస్తిగ్ఫార్ చేయలేదని క్రైస్తవులు చెబుతుంటారు. మరల ఇలా తెలిపారు. అది వారి తప్పుడు ఆలోచన. “ హ్రజత్ ఈసా అలైహిస్సలాం ఇస్తిగ్ఫార్ చేయలేదు అనడం. ఇది వారి మూర్ఖత్వం, అజ్ఞానం. పైగా వారు యేసుపై తప్పుడు ఆరోపణ చేస్తారు. అతను తన బలహీనతలను పదేపదే ఒప్పుకున్నాడు మరియు ఇస్తిగ్ఫార్ కూడా చేసాడు అని కొత్త నిబంధన అధ్యయనం వెల్లడిస్తుంది. ‘ఏలీ, ఎలీ లామా సబక్తానీ?’ అని అతను వేసిన కేకలో అర్థం ఏమిటి? ఇప్పుడు చెప్పండి. ‘నా తండ్రీ, నా తండ్రీ! అని ఎందుకు పిలువలేదు. హీబ్రూలో దేవుణ్ణి ఏలి అని అంటారు. ఈ పదం యొక్క అర్థం ఏమిటంటే, ‘దయ చూపండి మరియు నాకు సహాయం చేయండి మరియు నన్ను ఇలా విడిచిపెట్టవద్దు (మరో మాటలో, నన్ను రక్షించండి)’ వాస్తవమేమనగా, కష్టమేమిటంటే, భారతదేశంలో భాష పరమైన విభేదం వలన ఇస్తిగ్ఫార్ యొక్క నిజమైన అర్థం మరియు ఉద్దేశ్యం కోల్పోవడం జరిగింది. అంతేగాకా ఆయా దుఆలను అనగా నమాజ్, ఇస్తిగ్ఫార్, తౌబహ్ లను ఒక జంతర్ మంతర్‌గా భావించారు. మీరు ఎవరికైనా ఇస్తిగ్ఫార్ చేయమని సలహా ఇస్తే, వారు జపమాల మీద ఇస్తిగ్ఫార్ ఒకటి లేదా రెండు వందల సార్లు పఠిస్తారని వారు సమాధానం ఇస్తారు, కానీ మీరు వారిని దాని అర్థం అడిగితే, వారికి ఖచ్చితంగా ఏమీ తెలియదు అని చెబుతారు.

ఇస్తిగ్ఫార్ అనేది అరబిక్ పదం, దీని అర్థం క్షమాపణ కోరడం, ఓ దైవమా! మునుపటి పాపాల యొక్క పరిణామాల నుండి నన్ను రక్షించుము. ఎందుకనగా పాపం ఒక విషం. కాబట్టి దానికి తప్పకుండా ప్రభావం ఉంటుంది. కావున భవిష్యత్తులో ఇలాంటి పాపములు మరల పునరావృతం కాకుండా మమ్ములను కాపాడుము.

కేవలం పదాల ఉచ్చరణల వలన ఎలాంటి ప్రయోజనం ఉండదు. ” మరల ఇలా తెలిపారు. “తౌబా అంటే పశ్చాత్తాపం మరియు విచారణతో ఒక పాపం నుండి దూరంగా ఉండటం. దానివల్ల నష్టమేమీ లేదు. దీనికి విరుద్ధంగా, పశ్చాత్తాపపడే సేవకుడిని అల్లాహ్ అమితంగా ప్రేమిస్తాడు అని వ్రాయబడింది. పైగా సర్వశక్తిమంతుడైన దేవుని పేరు తవ్వాబ్, దీని అర్థం ఏమిటంటే, ఒక వ్యక్తి తన పాపాల గురించి పశ్చాత్తాపపడి, పశ్చాత్తాపం చెంది, భవిష్యత్తులో వాటి నుండి దూరంగా ఉంటానని ప్రతిజ్ఞ చేసినప్పుడు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతని వైపు దయతో వస్తాడు. మనిషి యొక్క పశ్చాత్తాపం కంటే దేవుడు మనిషి వైపు ఎక్కువగా తిరుగుతాడు, ఎందుకంటే ఒక వ్యక్తి ఒక చేతి దూరం దేవుని వైపుకు వెళ్ళినచో దేవుడు అతని వైపు రెండు చేతుల దూరం ముందుకు వస్తాడు అని గొప్ప హదీసులో నివేదించబడింది. ఎవరైనా ఆయన వైపు నడుచుకుంటూ వస్తే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతనివైపు పరిగెత్తుకుంటూ వస్తాడు. అంటే, ఒక వ్యక్తి దేవుని వైపు తిరిగితే, సర్వశక్తిమంతుడైన అల్లా కూడా అతనిని అత్యంత దయ, క్షమాపణతో ఆదరిస్తాడు, కానీ అతను తన ముఖాన్ని భగవంతుని నుండి త్రిపుకొని కూర్చున్నచో సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు ఏమి నష్టం?.”

| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

(మాల్ఫుజాత్, సంపుటి 10, పేజీలు. 336–339, ప్రచురణ 1984)

ఇస్తిగ్ఫార్ యొక్క నిజమైన స్వభావాన్ని వివరిస్తూ, హుజూర్ (అ) ఇలా అన్నారు: “పవిత్ర ఖురాన్ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క రెండు పేర్లను ప్రస్తావించిందని తెలుసుకోవాలి . అల్–హయ్యీ మరియు అల్–ఖయ్యూమ్. అల్–హయ్యీ అనగా జీవించి ఉన్న దేవుడు మరియు ఇతరులకు జీవితాన్ని ఇచ్చేవాడు అని అర్థం. అల్–ఖయ్యూమ్ అంటే స్వీయ జీవనోపాధి మరియు ఇతరుల జీవనోపాధికి నిజమైన మూలం అని అర్థం. ప్రతి వస్తువు యొక్క అంతర్గత, బహిర్గతల జీవనోపాధి మరియు జీవితం ఈ రెండు లక్షణాల ద్వారనే కొనసాగుతుంది. ‘హయ్యీ’ అనే పదం ఆయనను ఆరాధించాలని కోరుతుంది. ఇందుకు ప్రతీక సూరా ఫాతిహాలో ‘ఇయ్యాకా న’బుదు’ ఉన్నది. అదేవిధంగా, ‘అల్–ఖయ్యూమ్’ అతని నుండి మద్దతును కోరుకోవాలని సూచిస్తుంది. అందుకు ప్రతీక ‘ఇయ్యాకా నస్తా’ఇన్’ అనే పదాల ద్వారా ప్రదర్శించబడుతుంది. హయ్యీ అనే పదం ఆరాధనను ఎందుకు కోరుకుంటుందనగా, అతను సృష్టించాడు మరియు సృష్టించిన తర్వాత, అతను వదిలిపెట్టలేదు. ఉదాహరణకు, భవనం నిర్మించిన తర్వాత తాపీ మేస్త్రీ (భవనం నిర్మించే వ్యక్తి) మరణించడం వల్ల ఆ భవనానికి ఎలాంటి హాని జరగదు. అయితే, ఒక వ్యక్తికి ఎల్లవేళలా సర్వశక్తిమంతుడైన దేవుని అవసరం ఉంటుంది. ఈ కారణంగానే సర్వశక్తిమంతుడైన దేవుని నుండి బలాన్ని పొందడం చాలా అవసరం. ఇది నిజమైన ఇస్తిగ్ఫార్. ఇస్తిగ్ఫార్ యొక్క వాస్తవం కూడ ఇదే. మరల దీనిని ఇంకా వివరించినచో పాపం చేసే వ్యక్తులకు కూడా ఇది వర్తిస్తుంది, వారు ఈ పాపాల చెడు ఫలితాల నుండి రక్షించబడతారు. (ఒకవేళ పాపం చేయకపోయినా, సజీవంగా ఉండడానికి మరియు సర్వశక్తిమంతుడైన దేవుని ఆశ్రయంలో ఉండటానికి ఎప్పటికీ ఇస్తిగ్ఫార్ చేయాలి.) కానీ నిజమైన అర్థం మానవ బలహీనతల నుండి రక్షించబడడం. కాబట్టి, ఏ మానవుడైన, ఇస్తిఘ్ఫార్‌ను అనవసరమని భావించినచో అతడు నాస్తికుడు అని అర్థం. (మాల్ఫుజాత్, సంపుటి 3, పేజి 217, ప్రచురణ 1984)

మరల ఇస్తిగ్ఫార్ యొక్క నిజమైన సారాంశాన్ని వివరిస్తూ మరల ఇలా తెలిపారు. “పాపం అనేది రక్తాన్ని కలుషితం చేసే వ్యాధి, కానీ దానిని ఇస్తిగ్ఫార్ ద్వారా మాత్రమే నయం చేయవచ్చు.

ఇస్టిగ్ఫార్ అంటే ఏమిటి? చేసిన పాపాల యొక్క దుష్ప్రభావాల నుండి మరియు ఇంకా చేయని వాటి నుండి రక్షించడానికి సర్వశక్తిమంతుడైన భగవంతుని కోరుకోవడం. అదే విధముగా మానవునిలో ఉన్నటు వంటి పాపం చేసే సామర్థ్యం ఎప్పటికీ పాపాలకు పాల్పడకుండా ఉండటానికి మరియు అది లోలోపలే బూడిదగా మారడం.

ఇవి చాలా భయంకరమైన సమయాలు, కాబట్టి తౌబా మరియు ఇస్తిగ్‌ఫార్‌లో మిమ్మల్ని మీరు లీనం చేసుకోండి ” మనం ప్రయాణిస్తున్న కాలం చాలా భయంకరమైనది. తౌబా మరియు ఇస్తిగ్‌ఫార్‌లో మిమ్మల్ని మీరు లీనం చేసుకోండి. “మీ అంతర్గత స్థితిని అంచనా వేయడం కొనసాగించండి. ప్రతి మతస్థుడు, ప్రతి దేశస్తుడు, దైవ గ్రంథాలను పొందినవారు అందరు దాన ధర్మాలు చేయడం వలన శిక్షలు నివారించబడతాయని అంగీకరిస్తారు, కానీ శిక్షలు వ్యక్తమయ్యే ముందు మాత్రమే. ఒక్కసారి శిక్ష ప్రారంభమైనచో అది ఎప్పటికీ దూరం కాజాలదు. కాబట్టి, మీ వంతు రాకుండా ఉండడం కోసం మరియు అల్లాహ్ మిమ్ములను రక్షించడానికి మీరు నేటి నుండి ఇస్తిగ్ఫార్‌లు చేయండి మరియు క్షమాపణలు కోరండి.

(మాల్ఫుజాత్ సంపుటి 5, పుట 299, ఎడిషన్ 1984)

కాబట్టి, ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా, నేను ఇంతకు ముందు చెప్పినట్లుగా మనం క్షమాపణ కోరాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనల్ని అన్ని రకాల చెడుల నుండి మరియు పరీక్షల నుండి రక్షించుగాకా!.

పశ్చాత్తాపం యొక్క నిజమైన వాస్తవికతను మరింత వివరిస్తూ, ఇలా పేర్కొన్నారు: “పశ్చాత్తాపాన్ని మరియు క్షమాపణను తిరస్కరించడం అంటే మానవ ప్రగతికి తలుపులు మూయడమే.” పాశ్చాత్తాప వాస్తవాన్ని తిరస్కరించేవారు తమ

| అహ్‌దీస్ బోధనలు | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

ప్రగతి యొక్క తలుపులను తామే మూసుకున్న వారగుదురు. " ఎందుకనగా మనిషి తనలో తాను వ్యక్తిగతంగా పరిపూర్ణంగా లేడనే విషయం అందరికీ స్పష్టంగా తెలుసు, " అనగా తన స్వభావరీత్య అతడు పూర్తి పరిపూర్ణుడు కాడు. "కానీ వాస్తవానికి, అతనికి పరిపూర్ణత అవసరం. ఏ విధముగానైతే అతడు బాహ్య రూపంలో జన్మించిన తరువాత క్రమ క్రమంగా తన పరిజ్ఞానాన్ని పెంచుకున్నట్లుగానే అతనికి పరిపూర్ణత చాలా అవసరం. అంతేగాని మానవుడు పుట్టుకతోనే విజ్ఞానవంతుడు కాడు. అదే విధముగా అతడు పుట్టిన తరువాత తెలివి తేటలను అలవర్చుకునే సమయానికి అతని లక్షణాల స్థితి అథమ స్థాయిలో ఉంటుంది. చిన్న పిల్లల పరిస్థితిని గమనిస్తే, చాలా మంది పిల్లలు చిన్నగా రెచ్చగొట్టినా కూడ ఇతరులను కొట్టడానికి మొగ్గు చూపడం మరియు వారిలో చాలా మందికి అబద్ధాలు చెప్పడం మరియు ఇతర పిల్లలను దూషించడం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. మరి కొందరిలో దొంగతనాలు చేయడం, చాడీలు చెప్పడం, ఈర్ష్య పడడం, ఆసూయ చెందడం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. వారు పెద్దయ్యాక, వారు దుర్మార్గానికి ప్రేరేపించే మనస్థత్వానికి అలవాటు పడిపోతారు మరియు విభిన్న రకాల చెడు మరియు దుష్టత్వాలకు పాల్పడతారు. అవన్నియు దుర్మార్గాలు, దుష్కార్యములని స్పష్టముగా తెలుస్తాయి. సారంశమేమనగా, చాలా మంది యొక్క జీవితపు మొదటి దశ అపవిత్రమైనదిగానే ఉంటుంది. , (వ్యక్తి చుట్టూ ఉన్న సమాజం మరియు పరిస్థితులు వారిని అపవిత్రం చేస్తాయి) కానీ మంచి స్వభావం గల వ్యక్తి యుక్త వయస్సు యొక్క తీవ్రమైన దుష్ప్రభావల నుండి బయటపడినప్పుడు, అతను దేవుని వైపు మరలుతాడు. (మంచి స్వభావం కలిగినప్పుడు. వ్యక్తి ఈ ప్రపంచంలోని మలినాలను గమనిస్తాడు, ఆపై అతని దృష్టి దేవుని వైపు మళ్లుతుంది. అలా దృష్టిని అల్లాహ్ మళ్ళించడం వలన ఏమి జరుగుతుంది?) ఫలితముగా చిత్తశుద్ధితో పశ్చాత్తాపం చెంది, అవాంఛనీయ కార్యకలాపాల నుండి వైదొలుగుతాడు. ఆపై తన స్వభావం యొక్క వస్త్రాన్ని శుద్ధి చేయడం కోపం తాపత్రయ పడుతాడు. ఇవి మానవ జీవితంలోని దశలు, వీటిని ప్రజలు సాధారణంగా ప్రయాణించవలసి ఉంటుంది. ఒకవేళ పశ్చాత్తాపం అంగీకరించబడదు అనునదే నిజమైనచో, ఎవరికీ మోక్షాన్ని కల్పించకూడదని దేవుడు సంకల్పించుకున్నాడని దాని ద్వారా అర్థమవుతుంది. ఇవ్వడానికి కూడా ఉద్దేశించలేదని అర్థం.

(చష్మా-ఎ-మ'రిఫత్, రుహానీ ఖజాయిన్ సంపుటి 23, పేజీలు. 192-193).

ఒకానొక సందర్భంలో, కొందరు వ్యక్తులు వచ్చి, బైఅత్ చేశారు. ఆ సందర్భముగా సమావేశం ఏర్పాటు చేయడమైనది. వారిని ఉద్దేశించి హుజూర్ (అ) ఇలా తెలిపారు. "మానవజాతి నిజమైన మరియు నిష్కపటమైన పశ్చాత్తాపాన్ని ప్రదర్శించి పాపం నుండి విముక్తి పొందడం కోసం ప్రార్థించాలని అతడు ఇహలోకంలోగానీ, ఇహలోకంలోగానీ అవమానానికి గురికాకూడదు అని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కోరిక. ." ఇహలోకంలోను, పరలోకంలోను అవమానం నుండి రక్షించే విధంగా పశ్చాత్తాపపడాలి. మరల ఇలా తెలిపారు. "ఒక వ్యక్తి తాను చెప్పేదాని గురించి నిజమైన అవగాహనతో మాట్లాడి వినయాన్ని అలవర్చుకునే వరకు, వారి మాటలు దేవునికి చేరవు.

40 రోజులు గడిచినా, భగవంతుని కోసం ఏడవకపోతే వారి హృదయం గట్టిపడుతుందని సూఫీలు రాశారు. గట్టిపడిన హృదయానికి ఏడ్వడమే ఏకైక పరిష్కారం మరియు అటువంటి పరిస్థితిని ప్రేరేపించడానికి మార్గాలు ఉన్నాయి. వారు ఏమి సాధించారు మరియు వారి జీవిత స్థితిని చూస్తే - గతాన్ని ఒక్కసారి చూస్తే - (గతంలో చాలా బాధాకరమైన అనుభవాలు కూడా ఉన్నాయి) అప్పుడు ఒకరి హృదయం వణుకుతుంది మరియు కంపిస్తుంది. పాపం చేయలేదని చెప్పుకునే వ్యక్తి అబద్ధికుడు. తీపి పదార్థాలు ఉన్నచోట, చీమలు ఖచ్చితంగా వస్తాయి. అదేవిధంగా, బలహీనతలు సహజ సిద్ధముగా ఉంటాయి. వాటి నుండి ఎలా విముక్తి పొందగలడు? సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయ మరియు కరుణలు వర్షించనిచో పాపం నుండి ఎవరు రక్షించబడరు. ప్రవక్తలు మరియు సాధువులు కూడ తాము పాపం చేయమని గర్వించరు. బదులుగా, వారు సర్వశక్తిమంతుడైన దేవుని దయను ఎల్లప్పుడూ కోరుకుంటారు. ప్రవక్తలు క్షమాపణ కోరడం అంటే ఇదే, తద్వారా సర్వశక్తిమంతుడైన దేవుని దయ వారిపై ఉంటుంది. లేకపోతే, మానవజాతిని తన ఇష్టానుసారం చేయడానికి వదిలివేస్తే, అది నిర్దోషిగా మరియు స్వచ్ఛంగా ఉండదు. అల్లాహుమ్మా బాఇది బయిని వ బయిన ఖతాయాయ వంటి ఇతర దుఆలు కూడ ఇస్తిగ్ఫార్ యొక్క ఈ అర్థాన్ని వివరిస్తాయి. దేవుని సేవకులు కావడానికి రహస్యం ఏమిటంటే, ఒకరు దేవుని ఆశ్రయం పొందాలి, మరియు దేవుని ఆశ్రయం పొందని వ్యక్తి అహంకారం మరియు గర్వం కలిగి ఉంటాడు.

(మాల్ఫూజాత్ సంపుటి 6, పుట 21, ప్రచురణ 1984)

హుజూర్ (అ)ను ఒకరు ఒకసారి ఆరాధనలో అభిరుచిని మరియు ఆనందాన్ని ఎలా పొందగలరు? అని అడిగారు.

ఇప్పుడు కూడా ఈ విషయంలో ప్రజలు అనేక ప్రశ్నలు వేస్తున్నారు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. "సత్కర్మలు మరియు ప్రార్థనలలో లభించే అభిరుచి మరియు ఆనందం మీచే ఉత్పత్తి చేయబడవు. ఇది సర్వశక్తిమంతుడైన దేవుని దయ మరియు అతని అనుగ్రహం వలన మాత్రమే సాధించవచ్చు. ఎవరూ ఆందోళన చెందకూడదు. బదులుగా, ఆయన దయ మరియు బలం కోసం సర్వశక్తిమంతుడైన దేవునికి వేడుకోవడం కొనసాగించాలి (సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నుండి ఆరాధనలో ఆనందం మరియు అభిరుచిని కోరుకుంటూ ఉండాలి). మీరు దీని కోసం ప్రార్థన చేయడంలో అలసిపోకూడదు. ఎవరైనా తన ప్రార్థనలలో స్థిరంగా మరియు దృఢంగా ఉన్నప్పుడు, సర్వశక్తిమంతుడైన దేవుడు తన కృపను కురిపిస్తాడు. మరియు వారి హృదయంలో ఉన్న ఆందోళన మరియు అశాంతిని దూరం చేసి వారి కోరికలను నెరవేరుస్తాడు (మీ ఆరాధనలో అభిరుచి మరియు ఆనందాన్ని పెంపొందించడానికి మీరు ఆత్రుతగా మరియు పటిష్టముగా ఉన్నచో, చివరికి మీరు మీ లక్ష్యాన్ని సాధిస్తారు). మరో మాటలో చెప్పాలంటే, ఒకరు అభిరుచి, ఆనందాన్ని అనుభవించడం ప్రారంభిస్తారు మరియు ఆరాధన యొక్క మాధుర్యాన్ని రుచి చూస్తారు. ఏది ఏమైనప్పటికీ, ఎవరైనా పోరాడకుండా మరియు కష్టపడకపోతే (ఒకవేళ ప్రయత్నం చేయకపోతే) మరియు గాలిని ఊదడం ద్వారా దీనిని సాధించవచ్చని అనుకుంటే, ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క చట్టాలు మరియు ఆచరణకు అనుగుణమైన చర్య కాజాలదు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను ఎవరైనా ఈ విధంగా పరీక్షిస్తే అతను సర్వశక్తిమంతుడైన దేవుడిని వెక్కిరిస్తున్న వాడు అవుతాడు. మరియు నాశనం అవుతాడు.

మీ హృదయాలు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ చేతిలో ఉన్నాయని గుర్తుంచుకోండి. ఆయన అనుగ్రహం లేకుంటే, మరుసటి రోజు మీరు క్రైస్తవులుగా మారతారు లేదా అవిశ్వాసం యొక్క మరొక మార్గాన్ని అవలంబిస్తారు. అందుకే మీరు సరైన మార్గంలో స్థిరంగా ఉండేందుకు నిరంతరం అతని దయ మరియు కరుణను ప్రార్థనల ద్వారా సహాయం కోరుతూ ఉండండి. సర్వశక్తిమంతుడైన దేవుని నుండి స్వతంత్రుడయ్యేవాడు సాతానుతో సమానం అవుతాడు. దీనిని నివారించడానికి, క్షమాపణలను కోరడం చేయాలి. తద్వారా అతనిని నాశనం చేయాలని పొంగే విషం నుండి అతడు రక్షించబడుతాడు.

(మాల్ఫూజాత్, సంపుటి 8, పుట 154-155, ప్రచురణ 1984)

అందువలన, ఆరాధన యొక్క ఉన్నత ప్రమాణాన్ని పొందడానికి కూడ ఇస్తిగ్ఫార్ చాలా ముఖ్యం. మరల సర్వశక్తిమంతుడైన దేవుని శిక్ష నుండి తనను తాను రక్షించుకునే రహస్యాన్ని వివరిస్తూ, హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు: "పశ్చాత్తాపం మరియు క్షమాపణలతో ప్రార్థించాలి. పశ్చాత్తాపం మరియు క్షమాపణ లేకుండా, ఎవరు కూడ ఏమీ సాధించలేరు. ఎవరైనా పశ్చాత్తాపాన్ని మరియు క్షమాపణ కోరితే, అప్పుడు మాత్రమే దేవుడు వారిని క్షమించగలడని ప్రవక్తలందరూ చెప్పారు. కావున సర్వశక్తిమంతుడైన దేవున్ని ప్రార్థించండి. మరియు భవిష్యత్తులో పాపాలను నివారించడానికి అతని నుండి సహాయం కోరండి. గత పాపాలకు

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్

SABIR BURQA HOUSE

ALL TYPES OF READYMADE BURQA



ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును

CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN

CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

క్షమాపణ కోరండి మరియు పదే పదే పశ్చాత్తాపపడండి, తద్వారా పాపం చేయడానికి మానవ స్వభావంలో ఉన్న సామర్థ్యం స్పష్టంగా కనిపించదు. మానవుల స్వభావంలో రెండు శక్తులు ఉన్నాయి. ఒకటి మంచి పనులు మరియు ధర్మాలను నిర్వహించడానికి చెందిన శక్తి, మరొకటి చెడుకు ప్రేరేపించు శక్తి. ఈ దుష్ట శక్తిని దూరంగా ఉంచడం సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కే సాధ్యం. ఒక రాయిలో నిప్పురవ్వ ఉన్నట్లుగానే మానవజాతిలో కూడ ఈ చెడు శక్తి ఉంది.

(మాల్ఫుజాత్ సంపుటి 9, పుట 372, ప్రచురణ 1984)

మరల ఇలా తెలిపారు: వ అనిస్తఘ్‌ఫిరూ రబ్బకుమ్ సుమ్మ తూబూ ఇలైహి. (సూరా హూద్ :4) "ఈ సమాజానికి రెండు విషయాలు మంజూరు చేయబడిందని గుర్తుంచుకోండి: ఒకటి శక్తిని సాధించుకోవడం కోసం." ఇస్తిగ్ఫార్ పఠించాలి. మరొకటి వారు సాధించిన శక్తిని ఆచరణాత్మకంగా ప్రదర్శించడం." తౌబా చేసుకుంటూ దేవుని సహాయాన్ని ఆర్జించుము. బలాన్ని పెంపొందించడానికి ఇస్తిగ్ఫార్ (దేవుని నుండి క్షమాపణ కోరడం) ఉంది, దీనిని ఇస్తిమ్దాద్ (మద్దతు కోరడం) లేదా ఇస్తియానాత్ (సహాయం కోరడం) అని కూడా వర్ణించవచ్చు. కసరత్తులు చేయడం మరియు బరువులు ఎత్తడం (ముందు చెప్పినట్లుగా) శరీరం యొక్క బలాన్ని మరియు శక్తిని పెంచుతుందని సూఫీలు వ్రాశారు, అదేవిధంగా దేవుని నుండి క్షమాపణ కోరడం ఒక ఆధ్యాత్మిక బరువు, ఇది ఆత్మను బలపరుస్తుంది మరియు హృదయంలో దృఢత్వాన్ని పెంచుతుంది. . బలాన్ని పెంపొందించుకోవాలనుకునే వ్యక్తి క్షమాపణ కోరాలి లేదా ఇస్తిగ్ఫార్ చేయాలి.

(మాల్ఫుజాత్, సంపుటి 2, పుట 67-68, ప్రచురణ 1984)

మరల ఇలా తెలిపారు. "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క అనుగ్రహపు మరియు దయతో కూడిన తలుపులు ఎప్పుడూ మూసివేయబడవు. ఒక వ్యక్తి నిండు మనస్సుతో మరియు చిత్తశుద్ధితో భగవంతుని వైపు మొగ్గు చూపితే, సర్వ మన్నించే మరియు దయగల దేవుడు అతని పశ్చాత్తాపాన్ని అంగీకరిస్తాడు. సర్వశక్తిమంతుడైన దేవుడు పాపులను ఎప్పటికైనా క్షమిస్తాడా లేదా అని ఆలోచించడం అనేది అతని పట్ల పూర్తిగా అవమానకరమైనది మరియు అసహ్యకరమైనది. ఆయన దయపు ఖజానాలు విస్తారమైనవి మరియు అనంతమైనవి. అతని ఆస్థానంలో కొరత లేదు, మరియు అతని తలుపు ఎవరికీ మూసివేయబడలేదు. అతని దయ విస్తృతమైన విద్య అవసరమయ్యే ఆంగ్లేయుల ఉద్యోగాల వంటిది కాదు. భగవంతుని వైపు ప్రయాసపడే వారు తదనుగుణంగా ఉన్నత పదవులను పొందుతారు మరియు ఇది ఖచ్చితంగా ఒక వాగ్దానం. సర్వశక్తిమంతుడైన భగవంతుని పట్ల నిరాశ చెంది, ఈ అజ్ఞాన స్థితిలో మరణించిన వ్యక్తి నిజంగా దురదృష్టవంతుడు మరియు దుర్మార్గుడు. ఒక వ్యక్తికి మరణం వచ్చినప్పుడు ఖచ్చితంగా అతని తలుపు మూసుకుపోతుంది. (మాల్ఫుజాత్, సంపుటి 3, పుట 296-297, ప్రచురణ 1984) అయితే, చివరికి, ఒకరు చనిపోతే, అప్పుడు ఆశ ఉండదు.

మరల ఇలా తెలిపారు: "అరబిక్ భాషలో తౌబా (పశ్చాత్తాపం) అంటే 'తిరిగి రావడం' అని అర్థం, అందుకే పవిత్ర ఖురాన్‌లో దేవుని పేరు తవ్వాబ్ అని కూడా ఉంది, అంటే అతను తరచుగా తిరిగి వచ్చేవాడు. దీనర్థం ఏమిటంటే, పాపాన్ని విసర్జించే వ్యక్తి స్వచ్ఛమైన హృదయంతో దేవుని వైపు తిరిగివచ్చినచో, సర్వశక్తిమంతుడైన దేవుడు అతని వైపుకు మరింత ఎక్కువగా కదులుతాడు. ఇది పూర్తిగా ప్రకృతి ధర్మానికి అనుగుణంగా ఉంటుంది. సర్వశక్తిమంతుడైన దేవుడు మానవ స్వభావంలో ఒక భాగం చేసాడు, ఒక వ్యక్తి స్వచ్ఛమైన హృదయంతో మరొకరి వైపు వెళ్ళినప్పుడు, అతని కోసం అతని హృదయం కూడా మృదువుగా మారుతుంది. అలాంటప్పుడు, ఒక సేవకుడు నిజమైన హృదయంతో సర్వశక్తిమంతుడైన దేవుని వైపు తిరిగి వచ్చినప్పుడు దేవుడు అతని వైపు రాకపోవడం అనేది ఎలా అంగీకరించగలదు? నిజానికి భగవంతుడు, దయగలవాడు మరియు కరుణామయుడు, తన సేవకుడి వైపు మరింత ఎక్కువగా మొగ్గు చూపుతాడు. అందుకే పవిత్ర ఖురాన్‌లో, మనం ఇప్పుడే చెప్పినట్లుగా, దేవుని పేరు కూడా తవ్వాబ్, అంటే తరచుగా మొగ్గుచూపు వాడని పేర్కొనడం జరిగింది. అనగా "మనిషి దేవుని వైపు పశ్చాత్తాపం మరియు వినయం మరియు సాత్వికం ద్వారా వస్తాడు. కాని దేవుడు మనిషి వైపు దయ మరియు క్షమాపణతో మొగ్గుచూపుతాడు. దయ అనేది సర్వశక్తిమంతుడైన దేవుని లక్షణాలలో ఒకటి కాకపోతే, ఎవరూ విడుదల చేయబడరు. సర్వశక్తిమంతుడైన దేవుని లక్షణాల గురించి ప్రజలు ఆలోచించకపోవడం మరియు పూర్తిగా వారి స్వంత చర్యలపై ఆధారపడటం విచారకరం. అయితే, ఎవరు ఎటువంటి కృషి చేయకున్న కూడ అల్లాహ్ మానవుని కొరకు భూమిపై వేలకొలది వరాలను సృష్టించినాడు. బలహీనమైన వ్యక్తికి అతని అజాగ్రత్తను గురించి హెచ్చరించినప్పుడు, అతడు తన పాత వస్త్రాన్ని తొలగించుకొని మరియు దేవుని ప్రేమ యొక్క అగ్నిలో దహించబడి, వచ్చినా కూడ దేవుడు దయతో అతని వైపు తిరగకూడదా? ఇది ప్రకృతి నియమమా? ఖచ్చితంగా కాదు మరియు అబద్ధీకుల మీద అల్లాహ్ యొక్క శాపం ఉంటుంది. (చష్మా-ఎ-మరిఫత్, రుహాని ఖజాయిన్ సంపుటి. 23, పేజీలు. 133-134)

మన జీవితాల్లో విశేషమైన మార్పు తీసుకురావడానికి మన దృష్టిని ఆకర్షిస్తూ, హుజూర్ (అ) ఇలా అన్నారు: "సర్వశక్తిమంతుడైన దేవుడిని పక్కనపెట్టి, ఔషధం మరియు మానవ వ్యూహాలపై ఆధారపడటం చాలా మూర్ఖత్వమని గుర్తుంచుకోండి. తమ జీవితంలో ఎంతటి మార్పును తీసుకరావలెననగా ఒక విధముగా చూసినచో అది పూర్తిగా కొత్త జీవితమైనట్లుగా తెలియాలి. ఇస్తిగ్ఫార్ జీవితమై ఉండాలి. ప్రాపంచిక విషయాలలో అధికంగా నిమగ్నమై ఉన్నవారు మరింత భయపడాలి (ప్రపంచ వ్యవహారాలలో నిమగ్నమై ఉన్నందున, ప్రార్థనలు చేయడానికి తగినంత సమయం దొరకదని చెప్పే వారు భయపడాలి). ఉద్యోగంలో ఉన్నవారు తరచూ దేవుని పట్ల తమ బాధ్యతలను పాటించడంలో విఫలమవుతారు. కొన్ని సందర్భాల్లో, జుహర్ మరియు అసర్ నమాజులను కలపడం మరియు మగ్రిబ్ మరియు ఇషా ప్రార్థనలను కలపడం కూడా అనుమతించబడుతుంది (పరిస్థితులు చాలా భయంకరంగా ఉంటే అప్పుడు ప్రార్థనలను కలపవచ్చు, లేకపోతే సమయాను కూలంగా ప్రార్థనలు చేయాలనేది సూత్రం). విధిగా ప్రార్థనలకు సెలవు మంజూరు చేయమని అధికారులను అభ్యర్థిస్తే, వారు వసతి కల్పిస్తున్నారని నాకు తెలుసు. ప్రభుత్వ అధికారులు ప్రార్థనల నిర్వహణకు అనుమతి ఇవ్వాలని ఉన్నతాధికారుల సూచనల మేరకు ఉన్నారు. బలహీనమైన సాకులను ఆశ్రయించడం ద్వారా ప్రార్థనను నిర్లక్ష్యం చేయడం స్వీయ బలహీనత తప్ప మరొకటి కాదు. దేవుని సేవకులకు ఇవ్వవలసిన హక్కులను మరియు దేవునికి ఇవ్వవలసిన హక్కులను అందించడంలో విఫలమవకండి. మీ బాధ్యతలను నెరవేర్చండి. "

(మాల్ఫుజాత్ సంపుటి. 1, పేజి 266)

అందువల్ల, ప్రాథమిక బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని మరియు వాటిని సక్రమంగా నెరవేర్చినప్పుడు మాత్రమే క్షమాపణ మరియు పశ్చాత్తాపం కోరడం అనేది వారికి ప్రయోజనంను కల్గిస్తుంది. ప్రార్థనలు స్థిరంగా ఉండాలి. అల్లాహ్ మరియు అతని సృష్టి యొక్క హక్కులను కూడా సక్రమంగా నెరవేర్చాలి.

మరల ఇలా తెలిపారు: "కనుక లేవండి. పశ్చాత్తాప పడండి మరియు మంచి పనులతో మీ ప్రభువును శాంతింపజేయండి. విశ్వాస దోషాలకు మాత్రమే మరణానంతరం శిక్షించబడుతుంది. హిందువులు, క్రైస్తవులు మరియు ముస్లింల మధ్య వివాదం పరలోకంలో నిర్ణయించబడుతుందని గుర్తుంచుకోండి, కాని దౌర్జన్యం , దుష్టత్వం, ద్రోహానికి పాల్పడుతూ అనైతికతతో అన్ని హద్దులు దాటినవారు ఈ ప్రపంచంలో శిక్షించబడతారు. వారు దైవిక శిక్ష నుండి తప్పించుకోలేరు. మీ ప్రభువును సంతోషపెట్టడానికి ప్రయత్నించండి మరియు అతను అత్యంత దయగలవాడని మరియు నిండు మనస్సుతో చేయునట్టి పశ్చాత్తాపంతో క్షణంలో మొత్తం జీవితకాల పాపాలను క్షమించగలడని గుర్తుంచుకోండి. అతని క్షమాపణ గురించి నిరాశ చెందకండి. గుర్తుంచుకోండి, మీరు అతని దయతో మాత్రమే రక్షింపబడతారు మరియు మీ ప్రయత్నాల ద్వారా కాదు (అందువలన, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వైపు మొగ్గు చూపడం కొనసాగించాలి మరియు అతని దయ మరియు క్షమాపణ కోసం వెతకాలి). ఓ దయగల మరియు కరుణమయుడవైన

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
Rajahmundry
Kadiyapu lanka, E.G.dist.
Andhra Pradesh 533126.
#email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

దేవా! మాపై దయ చూపుము. ఎందుకంటే మేము నీ సేవకులం మరియు నీ గుమ్మంపై మేము సాష్టాంగం పడ్డాము. ఆమీన్."

(లాహొర్ ఉపన్యాసం, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 174)

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రార్థనలకు వారసులను చేయుగాకా!. మరియు మనం తౌబా యొక్క నిజమైన అర్థాన్ని గ్రహిస్తూ, ఇస్తిగ్ఫార్ వాస్తవాన్ని తెలుసుకుంటూ తౌబా మరియు ఇస్తిగ్ఫార్ చేయు భాగ్యాన్ని కల్పించుగాకా!.

ఇప్పుడు నేను మరణించిన కొంతమంది సభ్యుల విశిష్టతలను ప్రస్తావిస్తాను మరియు తరువాత వారి అంత్యక్రియల పరోక్ష ప్రార్థనలను చదివిస్తాను. మొదటి ప్రస్తావన హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్హాఖ్ రజియల్లాహ్ అనుహు గారి కుమార్తె అయిన గౌరవనీయమైన అన్సా బేగం గారిది. 93 ఏళ్ల వయసులో ఆమె ఇటీవల కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా దయ వలన వారు వసియ్యత్ చేశారు. ఆమె ఖదియాన్‌లో జన్మించింది. హజ్రత్ మీర్ నాసిర్ నవాబ్ గారు ఆమె తాత. ఆమె తల్లి పేరు హజ్రత్ సలీహ్ బేగం, పీర్ మంజూర్ ముహమ్మద్ గారి కుమార్తె. ఆమె ప్రాథమిక విద్యను ఖాదియాన్‌లో పొందింది. సర్వశక్తిమంతుడైన అల్లా ఆమెకు ఇద్దరు కుమారులు మరియు ఒక కుమార్తెను అనుగ్రహించాడు. ఆమె దివంగత ఖాజీ షౌకత్ సాహిబ్‌ను వివాహం చేసుకుంది.

మీర్ మహమూద్ అహ్మద్ నాసిర్ తన సోదరి గురించి రబ్వా నుండి ఇలా వ్రాశాడు, "ఆమె చాలా సరళమైనది, దయగలది మరియు అమాయకమైనది. పెళ్లికి ముందు మా చెల్లి మా కుటుంబం మొత్తాన్ని చూసుకునేది. మరల ఇలా తెలిపారు. "రబ్వా యొక్క ప్రారంభ రోజులలో విద్యుత్తు ఉండేదికాదు. ఎండలు ఎక్కువగా ఉండేవి. మరియు ప్రజలు మట్టి ఇళ్ళలో నివసించేవారు." ఎండల నుండి మమ్ము మేము కాపాడుకోవడం కోసం సీలింగ్ ఫ్యాన్ ఉన్న ఒకే గదిలో మేమంత ఉండేవారము. ఆ ఫ్యాన్ త్రాడు సహాయంతో త్రిప్పేవారము. ఎవ్వరూ అడగకుండానే, మా కోసం, మేము ప్రశాంతంగా నిద్రపోవడం కోసం ఆమె బయటకు వెళ్లి తాడును ఊపుతూ ఉండేది. ఆమె ఇతరులకు సేవ చేయాలనే నిస్వార్థ అభిరుచిని కలిగి ఉండేవారు.

వారి పిల్లలు ఇలా వ్రాసారు, "మా అమ్మ చాలా నిజాయితీ గల అహ్మదీ ముస్లిం. ఆమె భార్యగా తన హక్కులు మరియు బాధ్యతలను నెరవేర్చింది. ఆమె స్వభావంలో చాలా సరళమైనది మరియు చాలా ప్రేమగలది. ఆమె ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖులాఫాలు మరియు సహచరుల జీవితాల నుండి వివేకంతో నిండిన ముఖ్యమైన సంఘటనల గురించి చాలా సరళంగా మాకు వినిపించేది. ఆమె జమాత్ చరిత్ర, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖులాఫాలు మరియు సహచరుల నుండి సంఘటనలను సులభంగా వివరించేది. ఆమె తన పిల్లలను మరియు సాధారణంగా ఇతరులను కూడా విశ్వాసంలో స్థిరంగా ఉండాలని మరియు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని సూచిస్తూ వచ్చింది. ఆమె జమాత్‌కు సేవ చేయడంలో చాలా చురుకుగా ఉండేది. ఆమె గొప్ప గుణం మానవత్వం పట్ల ఆమెకున్న కరుణ. ఆమెకు ప్రచారం పట్ల కూడా విపరీతమైన అభిరుచి ఉండేది. ప్రయాణిస్తున్నప్పుడు, ఆమె విమానాశ్రయం టెర్మినల్‌కు వెళ్లి పైలట్‌లతో సహా అందరికీ ఇస్లాం సందేశాన్ని బోధించేది. ఆమె అందమైన సుగుణాలను కల్గియుండేది. వాటిలో సరళత ఉంది. ఆమె చాలా బాగా ప్రసంగాలు చేసేది. ఆమె మేనకోడలు అమాతుల్ కాఫీ ఇలా వ్రాసింది, "ఆమె తన తల్లిదండ్రుల నుండి ప్రాథమిక శిక్షణను పొందినది. కావున చాలా స్థిరముగా ఉండేది. ఎట్టి పరిస్థితులలో కూడ ఆందోళనకు గురి అయ్యేవారు కాదు. ఆమెకు జమాఅత్ సేవా చేయాలనే ఉత్సాహం చాలా అధికముగా ఉండేది. ఆమె న్యూయార్క్‌లోని మసీదును శుభ్రం చేయడానికి క్రమం తప్పకుండా వెళ్ళేవారు. ఆమె బలం ఉన్నంత వరకు, ఆమె మార్కెట్‌కు వెళ్లినప్పుడల్లా అన్ని వర్గాల ప్రజలకు వారి అవగాహన ప్రకారం మరియు వారి భాషలో సందేశాన్ని ప్రచారం చేసేదని ప్రజలు అంటున్నారు. నిస్సహాయుల పట్ల మరియు పేదల పట్ల ఆమె హృదయంలో గొప్ప కరుణ మరియు ప్రేమ ఉండేది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆమె సంతానానికి ఆమె సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్గించుగాకా!. ఆమెను కరుణించుగాకా!. ఆమె స్థాయిని అంతస్థును పెంచుగాకా!.

రెండవ ప్రస్తావన సియాల్కోట్‌కుచెందిన గౌరవనీయమైన బుష్రా అక్రమ్ గారిది. ఆమె కూడా ఇటీవల మరణించింది. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. ఆమె 1955లో సియాల్‌కోట్‌లోని బదాల్‌లో జన్మించింది. ఆమె విశిష్టమైన లక్షణాలలో ఆమె సద్గుణవంతురాలు, నీతిమంతురాలు, క్రమం తప్పకుండా ప్రార్థనలు మరియు ఉపవాసాలు చేస్తూ, పాటించేవారు. మరియు చాలా నిజాయితీగా ఉండేవారు. ఆమె ఆతిథ్యం ఇచ్చేది మరియు పేదలకు అండగా ఉండేది. ఆమెకు ఖిలాఫత్ పట్ల ప్రత్యేక ప్రేమ ఉండేది. ఆమె జీవిత సమర్పితులను కూడా చాలా గౌరవించేది. ఆమెకు భర్త, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆమె కుమారుడు బాబర్ షాజాద్, సేరాలియోన్‌లోని జమాఅత్ మిషనరీగా సేవలందిస్తున్నారు. కావున వారు అంత్యక్రియలకు హాజరు కాలేకపోయారు.

మిషనరీ బాబర్ షాజాద్ గారు ఇలా వ్రాశారు, "నాకు జామియాలో ప్రవేశం లభించినప్పుడు ఆమె చాలా సంతోషించింది. వారు ఏమి అడిగారని ఆమె అడిగి తెలుసుకుంది. మరియు జామియాలో వారు నన్ను అడిగిన ప్రశ్నకు నేను సమాధానం ఇచ్చాను. కాని నీవు నీ తల్లిదండ్రుల ఏకైక కొడుకు కాబట్టి, నీవు నీ జీవితాన్ని అంకితం చేస్తే మరి నీ తల్లిదండ్రులను ఎవరు చూసుకుంటారు? అని ప్రశ్నించినట్లుగా నేను నా తల్లికి చెప్పగా, అది విన్న మా అమ్మ, 'నాకు ఏడుగురు కుమారులు ఉన్నట్లయితే, నేను వారందరినీ కూడ అంకితం చేసి ఉండేదానిని' అని చెప్పింది." మరల ఇలా వ్రాసాడు. "ఆమె చివరి రోజుల్లో ఆసుపత్రిలో ఉన్నప్పుడు ఎలా ఉన్నావని అడగడానికి నేను ఫోన్ చేసాను. ఆమె తీవ్ర అసౌకర్యానికి లోనైనప్పటికీ, తాను బాగానే ఉన్నానని, డాక్టర్ సూచించినట్లుగానే తిని, తాగుతున్నానని చెప్పింది. అంతేగాకా తనకు ఏమి జరిగినా కూడ నేను చింతించకూడదని మరియు నేను ఆఫ్రికాలోనే ఉండాలని మరియు నా పిల్లలను ఆందోళనకు గురి చేయకూడదని మా అమ్మ చెప్పింది. నీవు జీవిత సమర్పితుడివి కాబట్టి నీవు ఓపికగా ఉండాలి అని సూచించింది." మరల ఇలా వ్రాసారు. "ఇవే నా తల్లి చివరి మాటలు." ఆమె పేదలు మరియు వితంతువులను చూసుకునేవారు. మరియు వారికి ఆర్థిక సహాయం అందించేవారు. గోధుమలు లేదా వరి పంట వచ్చినప్పుడల్లా ఆమె దానిని వివిధ భాగాలుగా విభజించి తమ వాటాను కేటాయించేది. సర్వశక్తిమంతుడైన అల్లా ఆమెను కరుణించుగాకా!. ఆమె స్థాయిని అంతస్థును పెంచుగాకా!. ఆమె పిల్లలకు సహనాన్ని ప్రసాదించుగాకా!.

మూడవ ప్రస్తావన ఆస్ట్రేలియాకు చెందిన చౌదరి ముహమ్మద్ అక్తర్ గారి భార్య ముసర్రత్ జహాన్ గారిది. ఆమె కూడా ఇటీవలే 87 ఏళ్ల వయసులో కన్నుమూశారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వారి తండ్రి గారి తండ్రి హజ్రత్ బాబు ముహమ్మద్ అఫ్జల్ ఔజల్వి గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. వారి సమక్షంలోనే వీరు పెరిగారు. ఆమెకు బ్రెయిన్ హెమరేజ్ వచ్చి గత 16 సంవత్సరాలుగా మంచాన పడింది. ఆమె కొడుకు జాహిద్ మరియు కోడలు ఆమెను ప్రత్యేకంగా చూసుకున్నారు. ఆమె కోడలు ఇలా చెప్పింది, "ఆమె చురుకైన జీవితంలో ఆమె నాతో వ్యవహరించిన విధానం అత్తగారిలా కాకుండా నేను ఆమె కూతురిలా ఉండేది. ఆమె ప్రార్థనలు చేయడం, ఉపవాసాలు పాటించడం మరియు తహజ్జుద్ సల్పడంలో క్రమం తప్పకుండా ఉండేది. ఆమె నమాజ్‌ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. నమాజ్ కోసం ఆమె తన ఇంట్లో ఒక ప్రత్యేక స్థలాన్ని కేటాయించింది. మస్జిద్ ముబారక్‌లో దర్స్ (పవిత్ర ఖురాన్ బోధనలు) ఉన్నప్పుడు ఆమె దార్స్‌కు హాజరయ్యేందుకు దారుల్ ఉలూమ్ నుండి నడిచి వెళ్లేది మరియు ఆమె చివరి పది రోజులలో రమజాన్ తరావీహ్ ప్రార్థనల కోసం కూడా వెళ్తుండేది. ఖిలాఫత్ పట్ల ఆమెకు ఎంతో ప్రేమ మరియు గౌరవం ఉండేది. ఆమె భర్త రైల్వేలో స్టేషన్‌మాస్టర్. అతను ఎక్కడ ఉద్యోగం చేసినా



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)


**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

అక్కడ ఆమె తన ఇంట్లో పిల్లలకు పవిత్ర ఖురాన్ నేర్చుకోవడానికి పాఠాలు చెబుతుండేది. ఆమె రబ్వాలో స్థిరపడ్డాక అక్కడ ఖురాన్ తరగతులు కూడా నిర్వహించేది. ఆమెకు భర్త, ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆమె చిన్న కుమారుడు హఫీజ్ రషీద్ జావేద్ రబ్వాలో నజీమ్ దారుల్ ఖాజాగా పనిచేస్తున్న జీవిత సమర్పితుడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆమెకు తన క్షమాపణ మరియు దయను ప్రసాదించుగాక! మరియు ఆమె పిల్లలు ఆమె మంచి పనులను కొనసాగించేలా చేయును గాకా!.

నాల్గవ ప్రస్తావన గౌరవనీయమైన నాసిర్ అహ్మద్ ఖురేషీ గారిది. ఇటీవలే ఆయన 88 ఏళ్ల వయసులో కన్నుమూశారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అతను లజ్నా ఇమాయిల్లా కరాచీలో చాలా కాలం పాటు కార్యదర్శి ఇషాత్‌గా పనిచేసిన అమతుల్ బారీ నాసిర్ గారి భర్త. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. అతని మనవళ్లలో ఒకరైన వకాస్ ఖుర్షీద్ మిషనరీ కాగా, మరో మనవడు జామియా కెనడాలో చదువుతున్నాడు. అతని తండ్రి మహమ్మద్ శంషుద్దీన్ భాగల్‌పురి. 1913లో వారి కుటుంబంలో అహ్మదీయత్ స్థాపించబడింది. రెండవ ఖలీఫా రజి గారి శ్రీమతి హజ్రత్ సయ్యదా సారా బేగం తండ్రి గౌరవనీయులైన మౌల్వీ అబ్దుల్ మజీద్ ఆ ప్రాంతంలో ఒక సమావేశాన్ని నిర్వహించి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యానికి అనుకూలంగా వాదనలు వినిపించారు. ఫలితముగా అతని తండ్రి చాలా ప్రభావితమయ్యాడు మరియు వేదికపై వారిని కలవడానికి వెళ్ళాడు. వారు చదివిన కొంత సాహిత్యాన్ని అతనికి అందించాడు. ఆ తరువాత అతడు అహ్మదీయత్ పట్ల మక్కువను పెంచుకున్నాడు. అతను దుఆలు చేశాడు. అందువలన సర్వశక్తిమంతుడైన అల్లా అతనికి ఇతర ఆశీర్వాద కలలతో పాటు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఆశీర్వాద ముఖాన్ని ఒక కలలో చూపించాడు. అందువల్ల, అతను హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ స్సాని రజి కు బైఅత్‌తో కూడిన ఒక లేఖ రాశాడు. ఈ విధంగా, అతను భాగల్పూర్‌లోని అహ్మదీయులలో అగ్రగామిగా ఉన్నాడు. విపరీతమైన వ్యతిరేకత కారణంగా, అతను తన భార్య మరియు పిల్లలతో కలిసి ఖాదియాన్‌కు వలస వెళ్ళాడు, అక్కడ అతను చిత్తశుద్ధి మరియు ప్రేమను పెంచుకున్నాడు. అతను హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ స్సాని రజిగారి కారు డ్రైవర్‌గా పనిచేసే అవకాశం కూడా పొందాడు. నాసిర్ ఖురేషీ సాహిబ్ ఖాదియాన్‌లో జన్మించాడు. విభజన తరువాత, అతను కరాచీకి వెళ్లి అక్కడ తన విద్యను అభ్యసించాడు. పరిస్థితులు అనుకూలించనప్పటికీ ఎంతో శ్రమతో, అంకితభావంతో చదువు కొనసాగించాడు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బీఏ చేసి, ఆపై టెలిఫోన్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం చేసి జనరల్ మేనేజర్ స్థాయికి చేరుకున్నాడు. ఆయన పదవీ విరమణ చేసినప్పుడు, కష్టపడి పనిచేసే మరియు నమ్మకమైన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. జమాతే అహ్మదీయ కరాచీలో, నజీమాబాద్ చాప్టర్ స్థానిక అధ్యక్షుడిగా పనిచేశాడు. అతను వేరే చోట నివసించాడు మరియు అక్కడ స్థానిక అధ్యక్షుడిగా కూడా పనిచేశాడు. సర్వశక్తిమంతుడైన అల్లా అతనికి క్షమాపణ మరియు దయను ప్రసాదించుగాకా!.

అతని భార్య, అమాతుల్ బారీ గారు ఇలా వ్రాసారు. "అతను ఎప్పుడూ ప్రార్థనలు చేయడంలో మరియు ఉపవాసాలు పాటించడంలో క్రమం తప్పకుండా ఉండడాన్ని నేను గుర్తించాను. అతని హృదయం మసీదుతో జోడించబడింది. అతను బాధ్యతాయుతమైన భర్త మరియు అతను తన పిల్లల చదువు మరియు శిక్షణలో చాలా శ్రద్ధ తీసుకునేవాడు. ఆపదలో ఉన్నవారికి కూడా సహాయం చేసేవాడు. అతనికి ఖిలాఫత్ పట్ల గాఢమైన ప్రేమ ఉండేది. అతను ఎప్పుడూ నిజాయితీగా మరియు సూటిగా మాట్లాడేవారు. " భగవంతుని దయ వల్ల వసియ్యత్ చేశాడు. . సర్వశక్తిమంతుడైన అల్లా అతని పుణ్యాల వారసత్వాన్ని కొనసాగించడానికి అతని పిల్లలను అనుమతించుగాకా!.

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు స్పేయిన్ పర్యటించిన సందర్భమున ప్రచార ప్రాధాన్యతను తెల్పుచు 2018లో చేసిన ప్రసంగం.**

---

وَمَنْ أَحْسَنُ قَوْلًا مِّمَّن دَعَا إِلَى اللَّهِ وَعَمِلَ صَالِحًا وَقَالَ إِنَّنِي مِنَ الْمُسْلِمِينَ○

ఈ సూక్తి అనువాదమిట్లు గలదు. అల్లాహ్ వైపు పిలుచు, సత్కార్యములొనరించు వాని కంటే ఉత్తముడు ఎవరుండగలడు. మరియు ఇట్లనును. నిశ్చయముగా నేను సంపూర్ణ విధేయులలోని వాడను.

(హామీం అస్సజ్దహ్: 34)

ఈ సూక్తి ఒక సంపూర్ణ ఆదర్శము. ఒక విశ్వాసిలో ఉండవలసిన ప్రత్యేకతలన్నిటిని ఈ సూక్తి స్పష్టము చేయుచున్నది. ఒక స్వచ్ఛమైన ముసల్మానుడు కాకుండ మరెవరు ఈ విషయాలను ఆచరించెదరు. అల్లాహ్ తఆలా సూచించిన ఈ మూడు విషయములు లేదా విశిష్టతలు ఎవరిలోనైనా వున్నచో అతని జీవితములో విప్లవము ఏర్పడవచ్చును. అలాంటి వ్యక్తి కేవలం తన జీవితంలోనే కాకుండా, సమాజములో కూడ ఒక విప్లవాన్ని సృష్టించినవాడగును. ఆ మూడు విశిష్టతలు ఇలా గలవు. అల్లాహ్ వైపు ఆహ్వానించుట, సత్కర్మలు చేయుట, వినయ, విధేయతను చూపుతు నేను అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త బోధనలన్నిటిని ఆచరించువాడనని లేదా ఆచరించుటకు సాధ్యనమైనంత వరకు కృషి చేస్తానని ప్రకటించవలెను.

ఈ విషయములలో మొదటి విషయము, ఒక విశ్వాసిని ధార్మిక విద్య నేర్చుకొని, ఇతరులకు నేర్పించువాడిగా తీర్చిదిద్దును. అంతేగాకా అల్లాహ్ తాలా హక్కులు ఏమిటి?, వాటిని మీరు ఏ విధముగా తీర్చవలెను అనే విషయములను ప్రపంచానికి చాటి చెప్పమని కూడ నేర్పుతుంది. అల్లాహ్ తాలా ఒకరిపై మరొకరికి ఎలాంటి హక్కులను కల్పించెను?, వాటిని మీరు ఏ విధముగా నెరవేర్చవలెను? అనే విషయాలను కూడ బోధిస్తుంది. ఇతరుల శ్రేయస్సు కోరు హృదయమున్నప్పుడే ఇతరులకు తెలియజేయాలనే శ్రద్ధ కల్గుతుంది. ఇతరులను షైతాన్ పిడికిలి నుండి రక్షించుటకు మనసులో ఒక వ్యాకులత, శ్రద్ధ ఉన్నప్పుడే ఇతరులకు నేర్పించేందుకు ఆసక్తి కలుగును. దైవభక్తుల వర్గమును విస్తృత పర్చాలనే ఆలోచన ఉన్నప్పుడే ఇది సాధ్యమగును. అనేక ఆసక్తులను, అభిరుచులను ఎరవేసి అల్లాహ్ నుండి దూరం చేయాలని ప్రణాళికలు రచించిన షైతాన్ ఎత్తుగడల నుండి ఇతరులను రక్షించుటకు ఈ విశిష్టతలు గలవారు లేదా అల్లాహ్ సామీప్యమును ఆశించువారు, ఒక ఉత్సాహం, ఒక పట్టుదల ఉన్నవారు, దైవభీతి కలిగి, అతని అనుగ్రహమును అన్వేషించు వారే ఈ విధమైన ప్రయత్నములు, కృషి చేయగలరు.

రెండవ విశిష్టత సత్కర్మలు చేయుట. అనగా అల్లాహ్ తఆలా, అతని దాసుల హక్కుల వైపు దృష్టి సారించడమే కాక స్వయముగా తానొక ఆదర్శముగా నిలిచి ఇతరులకు స్ఫూర్తిగా నిలువవలెను. లేనిచో మీ ధార్మిక విద్య కూడ నిరుపయోగమగును. అల్లాహ్ తఆలా వైపు ఆహ్వానించు సేవ కూడ నిష్ప్రయోజనమై అసఫలమగును. ఒకవేళ ఈ పరిస్థితియే ఏర్పడినచో అల్లాహ్ వైపు ఆహ్వానించు ప్రయత్నములన్నియు నిరుపయోగమగును. అల్లాహ్ తాలా ప్రీతి కూడ లభించదు.

మూడవ విశిష్టతను ఇట్లు తెలిపెను. అనగా స్వచ్ఛమైన విశ్వాసుడు నేను సంపూర్ణ విధేయులలోని వాడనని, అనగా అల్లాహ్, అతని ప్రవక్త ఆదేశములను సంపూర్ణముగా విశ్వసించడమే కాక నా జీవితములో భాగముగా చేసుకుంటానని, నేను ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చాను లేదా నిచ్చెదనని ప్రకటించవలెను. విధేయతలో వర్తమాన ఖలీఫాను, జమాఅత్ వ్యవస్థను అనుసరించడం కూడ వచ్చును. అంతేగాని నేను చాలా అధికముగా ప్రచారం చేయుచున్నాను, నాకు ధార్మిక విద్య పట్ల చాలా అవగాహన గలదు, నాకు ఎలాంటి వ్యవస్థ యొక్క అవసరం లేదని తెలుపుకోవడం అల్లాహ్ తాలాకు ఏ మాత్రం నచ్చదు. ఈ కాలములో అల్లాహ్ తఆలా ఒక జమాఅత్‌ను స్థాపించదలచెను, కనుక అతడు స్థాపించెను. అట్టి జమాఅత్‌తో తప్పకుండ మమేకం కావలెను. అల్లాహ్

**128 వ జల్సా సాలాన ఖాదియాన్**

**సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 128వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 29, 30, 31 డిసెంబర్ 2023 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.**

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

వైపు ఆహ్వానించడం చాలా మంచి పనియే, కాని "ఇన్ననీ మినల్ ముస్లిమీన్" అనగా నేను విధేయత యొక్క ఉన్నత ప్రామాణికములను స్థిరపర్చుతూ వాటిని ఆచరించువాడనని ప్రకటించుకోవడం కూడ తప్పని సరియగును.

అదే విధముగా వినయ, విధేయతల ప్రామాణికత స్థాయి ఉన్నతముగా ఉన్నప్పుడే సత్కర్మలు, పుణ్యకార్యములు, దైవభీతి స్థాయిలు కూడ లభించును. సత్కర్మలు చేయువారిగా లేదా ధార్మిక సేవలు చేయువారిగా బాహ్యముగా కనిపించే కొందరి అంతము సంతృప్తికరముగా ఉండకపోవడము కొన్ని సందర్భాలలో కనిపించును.

అందుకే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. ఒక విశ్వాసి, ఒక ఉత్తమమైన వాక్కు పలుకువారు,ఉన్నత ప్రామాణికమును నెలకొల్పువారు నేను వినయ, విధేయతలను గలవాడను, నేను అల్లాహ్ తాలా ఏర్పర్చిన వ్యవస్థను పూర్తి వినయ, విధేయతలతో అనుసరిస్తున్నాని ప్రకటించుకున్న తరువాతయే వారి అంతము మంచిదగును. మనము ప్రచారములో సఫలమైనప్పుడు, మన పుణ్యములు సత్కర్మలు అయినప్పుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తరువాత ఖిలాఫత్ వ్యవస్థ పట్ల పూర్తి విధేయులైనప్పుడు, ఖిలాఫత్ అధ్వర్యములో కొనసాగుచున్న వ్యవస్థకు సహకరించు వారమైనప్పుడే అహ్మదీయులమైన మనము ఈ విధేయతతో కూడిన సంపూర్ణ ప్రమాణములు ఏర్పర్చిన వారమగుదుము. అంతేగాకా జమాఅత్ యొక్క ప్రతి సభ్యుడు, ప్రతి పదవి దారుడు, ప్రతి సేవకుడు, మురబ్బీలందరు వ్యవస్థను అర్థము చేసుకొని, ఒకరు మరొకరి హక్కులు చెల్లించినప్పుడే మన వ్యక్తిగత, సమైక్య ప్రయత్నములలో శుభములు కలుగును.

అల్లాహ్ తఆలా తన వాగ్దానము మేరకు, ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను పంపెననుటలో ఎలాంటి సందేహము లేదు. దైవ వాగ్దానముల మేరకు వారి ద్వారా ఏ పనులు పూర్తి కావలసి వున్నయో అవి తప్పక పూర్తి అగును. కొన్ని వారి జీవితములోనే పూర్తి అయ్యెను, మరి కొన్ని వారు పరమపదించిన తరువాత పూర్తి కావలసి వుండెను, అగుచున్నవి. వారి ద్వారా ఇస్లాం సందేశము ప్రపంచ నలుమూలలో వ్యాపించుచున్నది. సత్యవంతులు క్రమేణ అహ్మదియ్యత్ ఇస్లాంలో ప్రవేశించుచున్నారు. ఏ లక్ష్యము కోసం అల్లాహ్ తాలా తన ప్రవక్తలను అవతరింపజేయునో ఆ లక్ష్యమును అతడు తప్పక పూర్తి చేయును.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇట్లనెను. كَتَبَ اللّٰهُ لَاَغْلِبَنَّ اَنَا وَرُسُلِيْ (అల్ ముజాదిలా: 22) అనగా నేను, నా ప్రవక్త తప్పక విజయులగుదుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంపై కూడ అనేక సార్లు ఈ సువార్తవాణి అవతరించినది. వారి (అ) ని ఉద్దేశించి కూడ అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను. (తజ్కిర పుట: 84, ఎడిషన్ 4)

ఈ సూక్తిని విశ్లేషిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి: "ఇది అల్లాహ్ తాలా సాంప్రదాయం. భూమిపై మానవున్ని సృష్టించిన నాటి నుండి ఈ సాంప్రదాయము ఈ విధముగానే కొనసాగుతూ వస్తుంది. అతడు తన ప్రవక్తలకు, అవతార పురుషులకు సహాయ సహకారములను అందించును. వారిని విజేయులను చేయును. ఈ విషయమును అతడు ఇట్లు తెలిపెను. كَتَبَ اللّٰهُ لَاَغْلِبَنَّ اَنَا وَرُسُلِيْ (అల్ ముజాదిలా: 22). విజయము అనగా ఏ విధముగానైతే దేవుని ఆధిపత్యంను భూమండంపై సుస్థిరపర్చాలనే సంకల్పముతో ప్రవక్తలు, అవతారులు అవతరించెదరో వారి సంకల్పమును ఎవరుకూడ ఎదురించలేక పోవుదరు.అదే విధముగా అల్లాహ్ తాలా కూడ శక్తి వంతమైన నిదర్శనాలను ప్రదర్శించి వారరి సత్యతను నిరూపించును. ఏ సత్యమార్గమును ప్రపంచములో స్థిరపర్చాలని నిశ్చయించుకొనునో దానిని అతడు తన ప్రవక్తల హస్తముల ద్వార విత్తించును. " (అల్ వసియ్యత్ , రూహానీ ఖజాయిన్ సంపుటి 20, పుట 304)

మరల వారిట్లు తెల్పిరి: "అతడు అతని అవతారులు ఎల్లప్పుడు విజయులవుదురని అల్లాహ్ తాలా ఆదిలోనే లిఖించిపెట్టెను. దానిని తన సాంప్రదాయముగా, చట్ట శాసనముగా నిశ్చయించెను." హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తనను గూర్చి ఇట్లు తెల్పుకొనిరి: " నేను అతని అవతారున్ని. అనగా దైవాంశభూతుడిని. అది కూడ నూతన ధర్మశాస్త్రము రహితముగా, నూతన వాగ్దానముల రహితముగా, నూతన నామరహితముగా. నేను కేవలం నబియేకరీం ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతితో, వారికి అంకితుడినై, వారి (స) ప్రతి రూపముగా అవతరించాను. అందుకే నేను ప్రకటిస్తున్నాను. అనాది నుండి అనగా ఆదమ్ కాలము నుండి ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు ఎల్లప్పుడు ఈ సూక్తి భావము నిజమయ్యెను. కనుక ఇప్పుడు కూడ నా విషయంలో కూడ ఇది నిజమగును."

(నుజూలే మసీహ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 18, పుట 380-381)

కావున అల్లాహ్‌తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వార ఏ మొక్కను ప్రపంచపు నలుమూలలో నాటింపజేయాలని చూసెనో ఆ మొక్క ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ధర్మశాస్త్రపు మొక్క. దాని పరిపూర్ణత, వ్యాప్తి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలముతో ముడిబడి యున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పిన విధముగాఏ సత్యమార్గమును ప్రపంచములో వ్యాపింపజేయాలని అల్లాహ్ తాలా నిశ్చయించునో దానిని తన ప్రవక్తల హస్తముల ద్వార విత్తించును. సంపూర్ణ ఇస్లాం వ్యాప్తి అను విత్తనమునే అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వార విత్తించెను. అంతేగాకుండా కొన్ని ప్రాంతాలలో పచ్చని పంటలను కూడ వారి(అ)కి అల్లాహ్ తాలా చూపించెను. వారు విత్తిన ఆ బీజపు మొక్కలు వారి తదుపరి ఖిలాఫత్ వ్యవస్థ ద్వారా ప్రపంచములో వ్యాపించుచున్నవి. ఒక రకముగా చెపుకోదలచినచో అల్లాహ్ తాలా వారి (అ) ద్వారా విత్తించిన బీజములు నేడు ప్రపంచములో గల ఇతర దేశాలకు వ్యాపించుచున్నవి. రైతులకు ఈ విధానం పట్ల అవగాహన గలదు. ఇక్కడ కూడ ఈ విధానం అమలులో ఉన్నది. నర్సరీల ద్వారా మొక్కలను పెంచి వాటిని ఇతర ప్రాంతాలకు తీసుకెళ్ళి నాటడం జరుగుతుంది. అదే విధముగా వారి (అ) పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క విజ్ఞాన, వివేకములతో కూడిన విశ్లేషణల నర్సరీలు, పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా వారు మనకు అందించిన ఇస్లాం స్వచ్ఛమైన బోధనలు ప్రపంచ నలుమూలలో వ్యాపింపజేయడం జరుగుతుంది. ప్రపంచము కూడ ఇస్లాం యొక్క సుందరమైన బోధనలకు ప్రేరేపితమవుతుంది.

కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ఇస్లాం సుందరమైన బోధనలు వ్యాపించాలి, వ్యాపిస్తున్నాయి అనే విషయంలో ఎలాంటి సందేహము లేదు. ఈ విషయమును గూర్చి అల్లాహ్ తాలా వారికి అనేక సార్లు తన సువార్తల ద్వారా శుభవార్తలను అందించెను. వాటిలో ఒకటి كَتَبَ اللّٰهُ لَاَغْلِبَنَّ اَنَا وَرُسُلِيْ. దీనిని గూర్చి తెల్పినాను. ఇది కాకుండా చాలా సువార్తవాణులు గలవు. వాటిలో ఒకటి రెండింటిని మీముందు ప్రస్తావించెదను. ఉదా॥ అతడిట్లనెను. ينصركم الله في دينه (తజ్కిర, పుట 574, ఎడిషన్ 4) అనగా అల్లాహ్ తఆలా తన ధర్మములో నీకు సహకరించును. అనగా నీవు చేపట్టుచున్న కార్యము అల్లాహ్ తాలా యొక్క ధర్మకార్యము, ఇస్లాం ధర్మము. దానిని మరొక దైవవాణీ ఇట్లు గలదు. ينصرك الله من عنده (తజ్కిర పుట: 39, ఎడిషన్ 4) అనగా అల్లాహ్ తఆలా తన వైపు నుండి నీకు సహకరించును. మరొక దైవవాణి ఇట్లుగలదు. "నీకు భూమి అంచుల వరకు గౌరవము ప్రసాదింతును" (తజ్కిర పుట 149, ఎడిషన్ 4). ఇస్లాం యొక్క సందేశమును వ్యాపింపజేయడం వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు గౌరవము దక్కును. ఈ గౌరవము కూడ అల్లాహ్ తాలా వైపు నుండి లభించును. మరొక దైవవాణి గలదు. ఈ దైవవాణి చాలా ప్రచురణలో ఉన్నది. అన్ని చోట్ల ఈ దైవవాణిని తెలుపుకోవడం జరుగుతుంది. ఆ దైవవాణిని గూర్చియే నేను తెలుప దలచుకున్నాను. ఆ దైవవాణి " నేను నీ ప్రచారమును ప్రపంచ నలుమూలల వరకు అందింతును" (తజ్కిర, పుట 260, ఎడిషన్ 4). ప్రతి ఒక్కరికి తెలుసును. ప్రతి ఒక్కరు చెప్పుకుంటారు. వారి సందేశము ప్రపంచములో వ్యాపించుననుటలో ఎలాంటి సందేహము లేదు. ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రేమికునిగా, ఒక వీరునిగా ప్రపంచము వారిని గుర్తించును, గుర్తించుచున్నది కూడ.

నేడు ఎమ్.టి.ఏ. ద్వారా అల్లాహ్ తఆలా స్వయముగా ప్రపంచములో ప్రచారమును అందించడంను మనము చూస్తున్నాము. నేను గతంలో కూడ ఈ విషయమును మీకు ఎన్నో సార్లు తెల్పినాను. ప్రాపంచిక పరముగా చూసినచో మనము ఒక టీ.వి చానల్ నడుపుతామని నేటికి కూడ ఊహించలేని పరిస్థితి. అందుకు తగిన వనరులు మన వద్ద లేవు. కాని అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో చేయబడిన వాగ్దానముల ఫలితముగా, నేడు 24 గంటల పాటు ప్రసారాలు కొనసాగుచున్నాయి. ప్రపంచములో గల అనేక భాషలలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ప్రపంచ నలుదిశల వరకు కార్యక్రమాలు చేరుతునన్నాయి. ప్రపంచపు అన్ని చివరల వరకు నా ప్రసంగాల అనువాదం చేరుతుంది. ఆరు నుండి ఏడు భాషల వరకు ప్రత్యక్షముగా నా ప్రసంగాలకు తోడుగా అనువాదంలు జరుగుచున్నాయి. నా ఖుత్బాలు, ఎమ్.టి.ఏ.లోని వివిధ కార్యక్రమముల ద్వారా అనేక మంది నిర్మలహృదయులు అహ్మదియ్యత్‌లో ప్రవేశించుచున్నారు.

ఎమ్.టి.ఏ. ద్వారా ప్రసారమయ్యే నా ఖుత్బాలు మరియు ఇతర

కార్యక్రమాలు ఏ విధముగా తమపై ప్రభావాన్ని చూపాయో, ఏ విధముగా వారు అహ్మదియ్యత్ వైపు ఆసక్తిని చూపారో, ఏ విధముగా వారికి అల్లాహ్ తాలా అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును కల్పించినాడో తెల్పుచూ అనేకుల నాకు లేఖలు వ్రాస్తున్నారు. రెండు మూడు రోజుల క్రితం ......... మురబ్బి గారు మరియు ఒక నూతన అహ్మదీ సోదరుని కార్యక్రమము ఎం.టి.ఏ లో ప్రసారమవుచుండెను. వారిట్లు తెల్పిరి. అహ్మదియ్యత్‌ను గూర్చిన పరిచయం ఏర్పడినప్పటికి బైఅత్ చేయుటకు వెనుకాడుచుంటిని. జుమా ప్రసంగాలు విన్న తరువాత కొంత సంతృప్తి లభించింది. వాటి ఫలితముగా బైఅత్ చేయాలనే ప్రోత్సాహం కూడ నాలో కలుగసాగింది. ఇవి అల్లాహ్ తఆలా పనులు, వారి వాగ్దానములు. ఇవి తప్పక పూర్తి అగును. ఇన్‌షాఅల్లాహ్. ఇందులో మన లేదా మరొక వ్యక్తి యొక్క స్వీయ ప్రయత్నం గాని లేకుండెను. కాని అల్లాహ్ వైపు ఆహ్వానించువారే ఉత్తమమైన విశ్వాసులని అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. కావున అల్లాహ్ తాలా తాను చేయాలనుకున్న పనిలో, చేయుటకు నిచ్ఛయించుకున్న పనిలో మలను కూడ భాగస్వాములను చేయాలని నిచ్చయించుకున్నాడు. అల్లాహ్ తాలా పుణ్యములో మనలను భాగస్వాములను చేయాలని భావిస్తున్నాడు. కావున అల్లాహ్ తఆలా తన బాధ్యతగా తీసుకున్న పని గురించి ప్రతి అహ్మది ప్రాముఖ్యత నివ్వవలెను. దీనిలో భాగస్వాములై మనము పుణ్యము పొందవచ్చును. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందువారు కావలెను.

కావున ఇక్కడ స్పెయిన్‌లో ఉంటున్న మీరందరు సమయము కేటాయించవలెను అనగా నెలకు కనీసం ఒకటి రెండు రోజులు ప్రచారము కొరకు కేటాయించవలెను. ఇక్కడి ప్రజల ఆలోచనల విధానమును బట్టి ప్రచారము కొరకు వివిధ పద్ధతులను అన్వేషించగలరు. స్పేయిన్‌కు చెందిన ఒక నూతన అహ్మదీయుడు రెండు మూడు రోజుల క్రితం నన్ను కలుసుకొనుటకు నా వద్దకు వచ్చి తన అభిప్రాయమును ఇట్లు తెలిపెను. ఇక్కడ ప్రచారం చేయవలసిన స్థాయిలో ప్రచారం చేయడం జరుగడం లేదు. జమాఅత్ చేయడం లేదు. వారి దృష్టిలో ఒకరిద్దరు మురబ్బిలు తప్ప మరేవరు కూడ స్పేయిన్ ప్రజల మనోభావాలను గుర్తించిన కూడ వారికి అనుగణముగా ప్రచారం చేయడం లేదు. నేటి పరిస్థితులలో యూరప్ దేశస్థుల వలే ఇక్కడి ప్రజలు కూడ ఇస్లాం ధర్మమును గూర్చి భయాందోళనకు గురి అవుచున్నారు. యూరప్ ప్రభావం ఇక్కడ కూడ గలదు. కాని చాల కాలము వరకు ఇక్కడ స్పేయిన్‌లో ముసల్మానులు జీవితం కొనసాగించినందున అంతర్గతముగా ముసల్మానులతో ఒక రకమైన అనుబంధము కూడ గలదు. కేవలం ఆ అనుబంధమును ప్రేరేపించవలసిన అవసరమున్నది. ప్రత్యేకించి ఇందిలీస్ రాష్ట్ర ప్రాంతాలలో.

కేంద్ర, స్థానిక ప్రచార కార్యదర్శులు, ఇతర పదవిదారులు పరిస్థితుల కనుగుణంగా ప్రచారము కొరకు ప్రణాళిక రచించవలెను. ప్రతి అహ్మది, ఖుద్దామ్, అన్సార్, లజ్న కూడ ప్రచారముకై సమయము కేటాయించవలెను. గత ఏడు, ఎనిమిది వందల సం॥ల క్రితం ఇక్కడి ముస్లిములను ఖడ్గ భయముతో క్రైస్తవులుగా మార్చివేసిరి. కాని మనము ప్రేమ, అనురాగము, ఇస్లాం అందమైన బోధన ద్వారా వారి హృదయములను జయించవలెను. జమాఅత్ పరిచయం, ఇస్లాం ప్రచారం ఇక్కడ నేడు చాలా విశృతస్థాయిలో జరుగుచున్నది. టీ.వి చానల్ మరియు పత్రికల వారు జమాఅత్‌ను గూర్చి ప్రచురిస్తున్నారు. ఖిర్తబ పత్రిక బహుశా సంపాదకులు లేదా మేనజర్ గారు నన్ను కలుసుకోవడం కొరకు వచ్చిరి. జమాఅత్‌ను గూర్చి ఏ విధముగా ప్రచురించబడుతందో వారు ఒక నమూనను నాకు చూపినారు. ఒక పేజి మొత్తం ప్రచురించడం జరిగింది. లండన్‌లో శాంతి సదస్సు ఏర్పాటు చేసినప్పుడు ఇక్కడి టీ.వి చానల్ మరియు పత్రిక ప్రతినిదులు కూడ అందులో పాల్గొనిరి. టీ.వి చానల్ ప్రతినిదులు నా ఇంటర్వ్యు కూడ తీసుకున్నారు. ఇక్కడి వచ్చిన తరువాత జమాఅత్‌ను గూర్చి, జమాఅత్ ప్రవేశపెట్టుచున్న ఇస్లాం శాంతియుత బోధనలను గూర్చి ఒక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రసారం చేయడం జరిగింది. నా ఇంటర్వ్యూలోని కొంత భాగాన్ని కూడ ఆ కార్యక్రమములో చూపించడం జరిగింది. కావున నేటికి 35, 40 సం॥ల క్రింత వున్న పరిస్థితి ఇప్పుడు స్పెయిన్‌లో లేదు.

నేడు సందేశము అందించడములో లోపము వున్నచో అది మనలోనే వున్నది. ఇక్కడి వివిధ నగరములలో అనగా మొరాకు, ఇతర అరబ్ దేశముల ప్రజలు ఇక్కడికి వచ్చి నివాసముంటున్నారు. అరబ్బి మాట్లాడేవారిచే వారి ప్రాంతములో ప్రచారము చేయవలెను. అరబి లిటరేచర్ పంచి పెట్టవలెను. గత కొన్ని సంవత్సరాలుగా యూ.కే మరియు జర్మన్ జామియాలో నుండి విద్యను ముగించి, షాహిద్ డిగ్రిని పూర్తి చేసుకొని మైదానంలోకి విచ్చేయుటకు సిద్దముగా ఉన్న విద్యార్థులను ముందుగా ఇక్కడికి స్పేయిన్‌కు పంపడం జరుగుతుంది. వారు ఇస్లాం అహ్మదియ్యత్‌లను గూర్చిన పరిచయంతో కూడిన స్పేయిన్ లిటరేచర్‌ను అక్కడి వివిధ పట్టణాలలో పంచిపెట్టడం జరుగుతుంది. బహుశా నాకు తెలిసినంత వరకు ఇప్పటి వరకు ముపై లక్షలకు పైబడి లిటరేచర్ పంచిపెట్టడం జరిగింది. స్పేయిన్ ప్రజలు చాలా ఆసక్తితో లిటరేచర్‌ను తీసుకుంటున్నారని, ఎంతో మర్యాద పూర్వకముగా కలుస్తుంటారని, వాటిని చదువుతంటారని, చాలా తక్కువ శాతం ప్రజలే వాటిని విసిరి వేస్తారని, అధికులు వాటిని చూస్తుంటారు, చదువుతుంటారు, తమ జేబులలో దాచుకుంటారని క్రొత్త మురబ్బీలు మరియు ఇక్కడికి వచ్చే జామియ విద్యార్థులు అందరు తెల్పుచున్నారు.

అదే విధముగా ఇక్కడి స్పేయిన్‌కు చెందిన ఒక మహిళ అహ్మదియ్యత్‌ను స్వీకరించినది. ప్రస్థుతం వారు లండన్‌లో నివాసం ఉంటున్నారు. వీరు అక్కడ మన నూతన అహ్మదీయ కార్యదర్శుల వారి భార్య. వారి భర్త ఇక్కడే ఉంటున్నారు. వారి కుటుంబీకులు, వారి తల్లిదండ్రులు అందరు ఇక్కడే ఉన్నారు. వారు కూడ ఇక్కడి వచ్చినప్పుడు అనేక పాఠశాలలకు, విశ్వవిద్యాలయాలకు, కళాశాలలకు వెళ్ళి ప్రచారం చేస్తుంటారు. వారు లండన్ నుండి ఇక్కడికి వచ్చి ఏ విధముగా జమాఅత్ సందేశమును, ఇస్లాం బోధనలను వ్యాపింపజేయాలని అవకాశాల కోసం ఎదురు చూస్తుంటారు. అలాంటప్పుడు ఇక్కడ నివాసముంటున్న వారు, మురబ్బీలు ఇలాంటి అవకాశాల కోసం ఎందుకు ప్రయత్నించడం లేదు. ఏది ఏమైనప్పటికి ఇక్కడ నివాసముండే అహ్మదీ పదవిదారులు, మురబ్బీలు ఈ విషయంలో ఒక పటిష్ట, వరుస కార్యాచరణను నిర్వహించవలెను. మీ దృష్టిలో ప్రచారమునకు అనుగుణమైన మార్గలు ఏమైన ఉన్నచో వాటిని వ్రాసి నాకు పంపగలరని నేను ఆ నూతన స్పేయిన్ అహ్మదీయురాలికి కూడ తెలిపాను. వారి నుండి సలహాలు రాగానే వాటిని కూడ ఇక్కడికి పంపించెదను. ఒకవేళ అవి ఆచరణకు అనువైనవే అయినచో, ఆ విధానాలు మీకు అర్థమైనచో వాటిననుసరించి ఒక ప్రణాళికను సిద్దం చేసుకోగలరు. కాని అన్నింటికన్న ముఖ్యమైనది పరస్పరం సహకరించుకోవలసిన అవసరమున్నది. వ్యక్తిగతాన్ని ప్రక్కకు పెట్టి జమాఅత్ ప్రయోజనములకు ప్రాధాన్యతనివ్వవలసిన అవసరమున్నది. అహ్మదీయులమై మనము మన బాధ్యతలను నిర్వహించవలసిన అవసరమున్నదని గ్రహించవలెను. ఒక ప్రత్యేకమైన ఉత్సాహంతో, అభిమనంతో, శ్రద్దతో బాధ్యతను నెరవేర్చవలసి ఉన్నది. సంవత్సరం తరువాత క్రొత్త మురబ్బీలు ఇక్కడికి వచ్చి నెల రోజులు లిటరేచర్ పంచిపెట్టడంతో ఉద్ధేశము పూర్తి కాదు. నేను వారిని ఇక్కడికి ఎందుకు పంపుచున్నానగా ఒక రకముగా మీకు సహాయం అందును, ఎందుకనగ ఇక్కడ జమాఅత్ సభ్యుల సంఖ్య చాలా తక్కువగా ఉన్నది. రెండవది దీని ద్వారా మీలో కూడ ప్రచారం చేయాలనే ఉత్సాహం పెరుగుతుంది. మాట్లాడే విధానం తెలియకపోవడం వలన ఎదురయ్యే సమస్యలు, భయాందోళనలు కూడ దూరమైపోవును. ఫలితముగా మీరందరు ప్రచార కార్యక్రమాలలో పాలుపంచుకోగలరు. ఇక్కడికి వచ్చే నూతన మరబ్బీలకు ఇక్కడి భాష తెలియదు. అయినా కూడ వారు అన్ని చోట్లకు వెళ్ళి, తమకు అప్పగించిన బాధ్యతను పూర్తి చేస్తుంటారు.

ఒక నిజమైన విశ్వాసికి అల్లాహ్ తఆలా అప్పగించిన కార్యము అనగా అల్లాహ్ వైపు ఆహ్వానమును మేము కూడ పూర్తి చేయాలనే ఒక ఉత్తేజము ఏర్పరచవలసిన అవసరమున్నది. ఒక బాధ్యతతో, ఉత్సాహంతో ఈ కార్యక్రమములో పాల్గొనవలసి ఉన్నది. ప్రచార మార్గములను అన్వేషించు బాధ్యత అందరి కంటే ఎక్కువ మురబ్బీలపై గలదు. అనంతరం జమాఅత్ సభ్యులకు తెలిపి, వారిని తమకు తోడుగా తీసుకెళ్లగలరు. జాతీయ స్థాయి ప్రచార కార్యదర్శి ప్రచార విషయంలో చాలా ఆందోళనను వ్యక్తపర్చుచున్నారు. వారు కూలం కుశముగా నాకు ఎలాంటి లేఖ వ్రాయలేదు. కాని వారికి ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదురవుచున్నట్లుగా, జమాఅత్ సభ్యులు సహకరించడం లేనట్లుగా నాకు అర్థమైనది. ఒకవేళ ప్రచార కార్యదర్శులకు, మురబ్బీలకు, జమాఅత్ సభ్యులకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుచున్నచో అమీర్ జమాఅత్ పరిష్కరించవలెను. ఇది అమీర్ జమాఅత్‌ల కర్తవ్యము. జమాఅత్ సభ్యులు కూడ పూర్తిగా సహకరించవలెను. నాకు వ్రాయగలరు. గతంలో కూడ కేంద్రీయ సంస్థయే ప్రచార ఖర్చులను భరించినది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశము కూడ ఇదియే. ప్రచార కార్యదర్శి, మురబ్బీలు, జమాఅత్ సభ్యులకు అన్ని విధాలా సహకరించవలెను. ఇస్లాం కోల్పోయిన వైభవమును మనము ఈ పద్ధతి ద్వారనే మరల తీసుకొని రాగలము.నేటి కాలపు పరిస్థితులను ఉదాహరిస్తూ, ప్రస్థుత ఇస్లాం స్థితిగతులను వివరిస్తూ హృదయ విధారముతో ఇట్లనిరి. ఇస్లాం వైభవము, ఘనతను ప్రపంచములో మరల స్థిరపర్చాలని అల్లాహ్ తాలా నిచ్ఛయించెను. ఇస్లాం వ్యతిరేకుల కుట్రలను అల్లాహ్ తాలా నాశనం చేయాలని నిర్ణయించెను. అందుకోసమే అల్లాహ్ తాలా వీరిని అవతరింపజేసి, ఒక

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA తెలుగు వార పత్రిక
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 07 - DEC- 2023 Issue No. 49

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

నూతన పరంపరను ఏర్పాటు చేయాలని చూసెను. అందుకే అల్లాహ్ తాలా నేడు ఈ పరంపర యొక్క గొప్పతనంను చాటు చున్నాడు. ఒకచోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ఈ కాలమెంతో శుభకరమైనది. ఎందుకనగా ఈ అంధకార కాలములో అల్లాహ్ తఆలా కరుణించి ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును ప్రత్యక్షపరచుటకు సంకల్పించెను. తెరచాటు నుండి ఇస్లాంకు సహకరించుటకు తగు ఏర్పాట్లు చేసెను. అందుకు ఒక పరంపరను స్థాపించెను. ఈ కాలము కంటే ఎక్కువ అంధకారము, ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానించడం, పవిత్ర ఖుర్‌ఆన్‌ను కించపరచడం ఎప్పుడైనా జరిగిందా? అని ఇస్లాం కొరకు ఒక వ్యాకులత కలిగివుండి దాని గౌరవము, ప్రాధాన్యత తమ హృదయములలో కలిగివున్న వ్యక్తులను నేను ప్రశ్నించదలచితిని. ముసల్మానుల దుస్థితిపై నాకు చాలా బాధ, కలత కలుగుతుంది. ఈ అవమానమును గుర్తించు విచక్షణ లక్షణము కూడ వారిలో లేదా? అని అనేక సందర్భాలలో నాకు బాధ కలుగుతుంటుంది. అని ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవము అల్లాహ్ తఆలాకు ఇష్టము లేదా? అతనెందుకు ఈ అంధకార కాలములో ఒక ఆకాశ సంస్థను స్థాపించడు? ఈ ఇస్లాం వ్యతిరేకుల నోరు మూయించుటకై ఎందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును, గౌరమును ప్రపంచములో వ్యాపింపజేయుట కూడ ఇష్టం లేదా?. వాస్తవానికి అల్లాహ్ తాలా అతని దేవదూతలు వారి (స) పై దురూద్‌లను పంపుచుండును. కావున ఈ అవమానకర సమయంలో ఇస్లాం వైభవమును ప్రదర్శించడం ఎంతో ముఖ్యమైనది. అందుకే దానిని అల్లాహ్ తాలా ఈ పరంపర ద్వారా స్థిరపర్చెను. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును, గౌరవమును తిరిగి స్థాపించుటకై, పవిత్ర ఖుర్‌ఆన్ సత్యతను ప్రపంచం ముందు చాటి చెప్పుటకై అతడే నన్ను అవతరింపజేసెను. నేడు ఈ పనులన్ని జరుగుచూనే ఉన్నవి. కన్నులు మూసుకున్న వారు దానిని చూడలేరు. వాస్తవానికి ఈ సంస్థ సూర్యుని వలె ప్రకాశించుచున్నది. దాని సంకేతములు, చిహ్నాముల సాక్షులను సమకూర్చినచో ప్రపంచములో ఏ చక్రవర్తి సైన్యము వాటికి సమానంగా నిలువదు. ఈ పరంపర యొక్క సత్యతకు నిదర్శనాలుగా ఉన్న వాటిని ఇక్కడ తెలియపర్చాలన్న అది అంత తేలికైన పనికాదు. ఎందుకంటే ఇస్లాంను పూర్తిగా అవమానించారు కావున, అల్లాహ్ తాలా వారి అవమానమునకు భిన్నముగా ఇస్లాం వైభమును ప్రదర్శించదలచెను."
(మల్ఫూజాత్ సంపుటి5, పుట 13-14, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

ఈ వైభవమును అల్లాహ్ తఆలా ప్రదర్శించుచున్నాడు. ఇక్కడ కూడ ప్రెస్, ప్రజలకు దృష్టి కలుగుచున్నది. ప్రపంచములోని కొన్ని దేశములలో ఇది బాహాటంగా బహిర్గతమగుచున్నది. ఈ విషయములన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను బలపర్చుచున్నవి. నేను ముందుగా తెల్పినట్లు అల్లాహ్ తాలా తన కార్యములను తానే చక్కబెట్టుచున్నాడు. కాని మనము అందులో పాలుపంచుకోవలెను. అందులో పూర్తిస్థాయిలో పాల్గొనవలెను.

వయసు పెరగాలని ఆశించువారు ప్రచార కార్యక్రమములో నిమగ్నము కావలెనని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి.

" మానవులందరు తమ జన్మ ఉద్దేశమును గూర్చి అవగాహనను కల్గి ఉండరు. కొందరు కేవలం జంతువుల వలే తిని త్రాగడంనే జీవితమని భావిస్తుంటారు. ఇన్ని కిలోల మాంసం తినాలి, ఇలాంటి దుస్తువులు ధరించాలి, వంటి అంశాలకే ప్రాధాన్యతనిచ్చెదరు. అంతకు మించి మరే విషయమును వారు పట్టించుకోరు. ఇలాంటి వారు పట్టుబడినచో కేవలం ఒకే ప్రయత్నంలో తనువు చాలించెదరు. కాని ధార్మిక సేవలో నిమగ్నమైన వారు ఆయా కార్యమును లేదా సేవను పూర్తి చేసేంత వరకు కరుణించబడుదురు. ఒకవేళ మానవుడు తన ఆయుష్షును పెంచుకోదలచినచో వారు సాధ్యమైనంత వరకు ధార్మిక సేవలో వినమ్రతతో తమ జీవితమును గడపవలెను. అల్లాహ్ తాలాను మోసం చేయలేమనే విషయమును తప్పక గుర్తుంచుకోవాలి. అల్లాహ్ తాలాను మోసం చేయాలనుకునే వారు తమను తాము మోసం చేసుకుంటారు, చివరికి దాని ఫలితముగానే నాశనమైపోతారు. మానవుడు స్వచ్ఛతతో, విధేయతతో ఇస్లాం అభివృద్ధి కొరకు పాటుపడడం, ధార్మిక సేవలో నిమగ్నం కావడంను మించి ఆయుష్షను పెంచు మరేదైన ఉత్తమ చిట్కా ఉన్నదా?. నేడు ఈ చిట్కా ఎంతో సఫలీకృతమగుచున్నది. ఎందుకనగా నేడు ధర్మమునకు ఇటువంటి వినమ్రులు అవసరమున్నారు. ఈ విషయము లేనిచో ఆయువుకు ఎలాంటి నమ్మకము లేదు. వృథా అగును."
(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 329, 330. ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ వైపు ఆహ్వానించు ప్రాముఖ్యతను గూర్చి తెల్పుచూ హజ్రత్ అలీనుద్దేశించి ఇట్లు హితోపదేశం చేసిరి. ఆ సువర్ణ హితోపదేశమే నేడు మనకు కూడ ఒక ప్రామాణికం ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున ఇట్లు తెల్పిరి. అల్లాహ్ ప్రమాణముగా! నీ ద్వారా ఒక వ్యక్తి సన్మార్గము పొందుట నీకు గొప్ప ఎర్రటి రంగు గల ఒంటెలు లభించడం కంటే మేలైనది.

(సహి బుఖారి, కితాబుల్ జిహాద్, బాబ్ మన్ అఖ్తారుల్ ఘజ్వ బఅదల్ బినాఅ, హదీస్ 2924)

ఎర్రటి ఒంటే ఆ కాలంలో చాలా విలువైనది. ఎర్రటి ఒంటేను కల్గి ఉన్నవారు ధనవంతులలో లెక్కింపబడేవారు. అందుకే ఈ ప్రాపంచిక ఆస్తి పాస్తులు చాలా అల్పమైనవి. వీటికి ఎలాంటి విలువ లేదు. కనుక మీరు ప్రచారము చేసి ఇతరులు సన్మార్గము పొందుటకు కారకులగుమని హుజూర్ (స) హితోపదేశం చేసిరి.

కావున ఇక్కడికి వచ్చిన వారు ప్రపంచ సిరిసంపదలను ఆర్జించదలచినచో ఆర్జించుకొనుము. కాని కొంత సమయాన్ని ప్రచారం కోసం తప్పకుండా కేటాయించవలెను. నేను నెలకు ఒకటి రెండు రోజులు కేటాయించమని సూచించాను కాని ఇంతకు మించి కేటాయించుటకు ప్రయత్నించగలరు. ఫలితముగా ప్రపంచము కూడ లభిస్తుంది. అల్లాహ్ తాలా ప్రీతిపాత్రులకు కూడ అర్హులవుతారు. నేను ప్రారంభములో తెల్పినట్లుగా ప్రచారం చేసినచో ధార్మిక విజ్ఞానం కూడ వృద్ధి చెందును. మరల ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. ఎవరైన ఒకరు ఒకరిని సన్మార్గము వైపునకు, సత్కార్యము వైపునకు ఆహ్వానించినచో అతనికి ఎంతగా పుణ్యము లభించుననగా, ఒకరు సత్కార్యము చేసినంతగా పుణ్యము లభించును. అందులో ఎలాంటి తరుగుదల ఉండదు.

(సహి ముస్లిం, కితాబుల్ ఇల్మ్, బాబ్ మిన్ సున్న సున్నతుల్ హసన్‌తు హదీస్ 6804)

నేను ప్రారంభములో పఠించిన సూక్తికి ఇది విశ్లేషణ. అల్లాహ్ వైపు పిలుచు, సత్కార్యములొనరించు వాని కంటే ఉత్తముడు ఎవరుండగలడు. ఆహ్వానించు వారికి కూడ పుణ్యము లభిస్తుంది, సత్కార్యము చేయువారికి కూడ పుణ్యము లభిస్తుంది. మార్గదర్శనం పొందువారికి కూడ పుణ్యము లభిస్తుంది. అల్లాహ్ వైపు ఆహ్వానించు వారికి ప్రాపంచిక బహుమానం కూడ లభించినది, పైగా వారి ఆయుష్షు కూడ వృద్ధి చెందినది. ఒక సత్కార్యము చేసిన ఫలితము కూడ లభించినది. కావున అల్లాహ్ తఆలా వరములకు వారసులగుటకు మనము ప్రచారము చేసి ప్రపంచవాసుల మార్గదర్శనమునకు సమయము కేటాయించవలెను.

ఇస్లాం సేవ వైపు మన దృష్టి కలిగించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

" ఇప్పుడు సమయము చాలా తక్కువగా ఉన్నది. నేను మీకు పదే పదే హితోపదేశం చేస్తున్నాను. ఇంకా 18 లేదా 19 సంవత్సరముల వయసేనని ఏ యువకుడు నమ్ముకొని వుండకూడదు. ఆరోగ్యవంతుడు తన ఆరోగ్యమును నమ్ముకొని గర్వపడకూడదు. మంచి స్థితి కలిగిన వ్యక్తి తన ఆడంబరమును నమ్ముకొని వుండకూడదు. ఈ కాలము విప్లవాత్మకమైనది. ఇది చివరి కాలము. సత్యవంతున్ని, అసత్యున్ని అల్లాహ్ తఆలా పరీక్షించదలచెను. ఇది సత్యము, విశ్వసనీయత చూపించవలసిన కాలము. చివరి అవకాశము ఇవ్వబడెను.

**(తదుపరి సంచికలో)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz